ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in
Published From Nizamabad

# ప్రజా కలం

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక
PRGI No.TELTEL/2010/33275



ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds & Public Notice Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526



సోమవారం | 24-08- 2026 | సంపుటి: 17, సంచిక: 142, నిజామాబాద్, పేజీలు : 8, వెల : 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆


# కమీషన్ల సర్కార్

-గత ప్రభుత్వం 15 శాతం, ఇప్పుడు 30 శాతం వసూళ్లు

- 22 ఏ ముసుగులో రియల్ ఎస్టేట్ దందా - కుమ్ములాటలతో కాంగ్రెస్ సతమతం

- ఐదేళ్ల పాలనపై అనుమానాలు - ఫీజు బకాయిలపై నేడు, రేపు దీక్ష

- సెప్టెంబర్ 17 నుంచి 'మోదీ సేవా సంకల్ప్ అభియాన్'

- బీజేపీ రాష్ట్ర చీఫ్ రాంచందర్‌రావు వెల్లడి



హైదరాబాద్, ఆగస్టు 23 (ప్రజా కలం ప్రతినిధి)

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవినీతి పాలనకు ప్రతీకగా మారిందని. గత ప్రభుత్వం 10నుంచి 15 శాతం కమీషన్లు తీసుకోగా, ప్రస్తుత సర్కార్ ఏకంగా 30 శాతం వసూలు చేస్తూ కమీషన్ల ప్రభుత్వంగా మారిపోయిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆరోపించారు. కాంగ్రెస్‌లోని కొందరు పెద్దలు 22ఏ ముసుగులో రియల్ ఎస్టేట్ దందా సాగిస్తున్నారని మండిపడ్డారు. అంతర్గత కలహాలతో కాంగ్రెస్ సతమతమవుతోందని, ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ప్రభుత్వం పూర్తికాలం కొనసాగుతుందా? అనే అనుమానాలు ప్రజల్లో కలుగుతున్నా యని పేర్కొన్నారు. ఢిల్లీలో ఆయన మీడియాతో మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం కుటుంబ పాలన, దోపిడీకి పాల్పడితే.. కాంగ్రెస్ ప్రభుత్వం 'బ్రదర్స్ సర్కార్'గా మారి దోపిడీ చేస్తుందని ఆరోపించారు. 22 ఏ పేరుతో రియల్ ఎస్టేట్ రంగంలో బిల్డర్లను వేధిస్తూ దోచుకుంటున్నారని మండిపడ్డారు. 22ఏ భూముల సమస్యపై బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో పార్టీ ఎమ్మెల్యేలు, కార్యకర్తలు రాష్ట్రవ్యాప్తంగా కలెక్టరేట్ల ముట్టడి, పోరాటాలు నిర్వహిస్తున్నా రని తెలిపారు. కాంగ్రెస్‌లో అవినీతి కొందరి చేతుల్లోనే కేంద్రీకృతం కావడంతోనే పార్టీ నేతల్లో తీవ్ర అసంతృప్తి, అంతర్గత విభేదా లు నెలకొన్నా యని, రహస్య సమావేశాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజా సమస్యలను గాలికొదిలేసిన బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలపై ప్రజలు విసుగుచెందారని, ప్రత్యామ్నాయంగా బీజేపీ వైపు చూస్తున్నారని స్పష్టం చేశారు.


తరువాయి 2వ పేజీలో...


# హద్దులు దాటితే సహించం

- కొండా సురేఖ, ఇతర నేతలపై క్రమశిక్షణ కమిటీ, ఏఐసీసీలదే తుది నిర్ణయం

- రాజయ్య, ఈటలను అర్ధరాత్రే బీఆర్ఎస్ నుంచి గెంటేయలేదా..?

- మోదీ, అమిత్‌షాలకు వ్యతిరేకంగా బీజేపీలో ఎవరైనా మాట్లాడగలరా..?

- సురేఖ, ఇతర నేతలపై క్రమశిక్షణ కమిటీ, ఏఐసీసీలదే తుది నిర్ణయం: మహేశ్ గౌడ్





నిజామాబాద్ ఆగస్టు 23 (ప్రజా కలం ప్రతినిధి)

కాంగ్రెస్‌లో ప్రజాస్వామ్య స్వేచ్ఛ ఎక్కువగా ఉంటుందని, అది ఏ ఇతర పార్టీలో ఉండదని.. అలాగని హద్దులు దాటి మాట్లాడితే ఎంతటి వారినైనా ఉపేక్షించబోమని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గతంలో బీఆర్ఎస్ నుంచి అప్పటి డిప్యూటీ సీఎం రాజయ్యను, ఈటల రాజేందర్‌ను అర్ధరాత్రే గెంటేయలేదా.. బీజేపీలో మోదీ, అమిత్‌షాలకు వ్యతిరేకంగా ఎవరైనా మాట్లాడగలరా.. అని ప్రశ్నించారు. ఆదివారం నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్‌లో ఉన్న స్వేచ్ఛ ఇతర ఏ పార్టీలో ఉండదన్నారు. పార్టీలో ఏవైనా ఇబ్బందులుంటే తనకు గానీ, ఏఐసీసీ ఇన్‌చార్జ్‌కు గానీ లేదా కేసీ వేణుగోపాల్, మల్లికార్జున ఖర్గేల దృష్టికి తీసుకెళ్లాలే తప్ప పార్టీ లైన్ దాటి బహిరంగ విమర్శలు చేస్తే అస్సలు సహించబోమని తేల్చి చెప్పారు. నామినేటెడ్ పదవుల భర్తీలో కాంగ్రెస్ కోసం కష్టపడిన వారికే పదవులు ఉంటాయని.. పాత నేతలకు 80 శాతం పదవులు, కొత్త నేతలకు 20 శాతం పదవులు ఇస్తామని తెలిపారు. కొండా సురేఖ, ఇతర నేతల విషయంలో క్రమశిక్షణ కమిటీ, ఏఐసీసీలు తుది నిర్ణయం తీసుకుంటాయని స్పష్టం చేశారు. సమావేశంలో ప్రభుత్వ సలహాదారు సుదర్శన్‌రెడ్డి, ఎమ్మెల్యే భూపతిరెడ్డి, డీసీసీ అధ్యక్షుడు నగేశ్ రెడ్డి పాల్గొన్నారు.

## చిన్నారిపై కామాంధుడి దారుణం

ఆరు నెలలుగా అత్యాచారం

62 ఏళ్ల వ్యక్తిపై కేసు నమోదు




3లో


## తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయండి

## లండన్‌లో తెలుగు ప్రవాసులకి సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు

లండన్: ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించతలపెట్టిన తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా ప్రచారం చేయాలని లండన్‌లో తెలుగు ప్రవాసులకి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. సీఎం రేవంత్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదివారం ఉదయం లండన్‌లోని తెలుగు ప్రవాసులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ అభివృద్ధి, భవిష్యత్ ప్రగతిపై ప్రవాసులతో వారు చర్చించారు. తెలుగు సమాజం ప్రతినిధులతో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు ఆత్మీయంగా ముచ్చటించారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో ప్రవాసులు కూడా భాగస్వాములు కావాలని స్పష్టం చేశారు. తెలంగాణ రైజింగ్ లక్ష్యాలను ప్రపంచవ్యాప్తంగా బలంగా ప్రచారం చేస్తూ, రాష్ట్రానికి మంచి రాయబారులుగా నిలవాలని కోరారు.



# రూ.100 కోట్లతో.. పేదలకు 'కార్పొరేట్' విద్య!..

-అమీన్పూర్‌లో నూతన పాఠశాలలకు ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన



పటాన్‌చేరు,ఆగస్టు 23 (ప్రజా కలం) ప్రతినిధి

అమీన్పూర్ సర్కిల్‌లోని బీరంగూడ,అమీన్పూర్ ప్రాంతాల పేద,మధ్యతరగతి విద్యార్థులకు అత్యాధునిక వసతులతో కూడిన పాఠశాలలు అందుబాటులోకి రానున్నాయి. సుమారు రూ.100 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టనున్న పాఠశాల నిర్మాణ, నవీకరణ పనులకు ఆదివారం పటాన్‌చేరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన చేశారు.

అమీన్పూర్ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సముదాయం, నవ్య రోడ్డులో నూతన పాఠశాలలు, కిష్టారెడ్డిపేట ఉన్నత పాఠశాల నవీకరణ పనులకు శ్రీకారం చుట్టారు. పేద, మధ్యతరగతి విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్య అందించాలనే లక్ష్యంతో ఆధునిక వసతులతో పాఠశాలలను నిర్మిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఒకే ప్రాంగణంలో ప్రాథమిక పూర్వ విద్య నుంచి ఇంటర్మీడియట్ వరకు ఉచిత విద్య అందించేలా పాఠశాలలను తీర్చిదిద్దనున్నట్లు తెలిపారు.

ఆటస్థలాలు, డిజిటల్ తరగతి గదులు, అత్యాధునిక ప్రయోగశాలలు, గ్రంథాలయాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీ జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మాజీ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, మాజీ సర్పంచ్ కృష్ణ, టీజీఈడబ్ల్యూడీఐసీ కార్యనిర్వహణ ఇంజినీర్ శ్రీనివాస్‌రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి సుధాకర్, సీనియర్ నాయకులు గోపాల్, కృష్ణ, జగదీష్, సునీత, శ్రీనివాస్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు..

# జిల్లా కేంద్రాల్లోనే 90 శాతం వైద్య చికిత్సలు

- ప్రజారోగ్య వ్యవస్థలను బలోపేతం చేస్తున్నాం.

- ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ.

- నారాయణఖేడ్ లో బాలాజీ అనురాధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవంలో మంత్రి దామోదర్ రాజనర్సింహ వెల్లడి.






సంగారెడ్డి ప్రతినిధి ఆగస్టు 23( ప్రజా కలం):

రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గ పర్యటన. ఈ పర్యటనలో నారాయణఖేడ్ పట్టణంలో ఆధునికంగా ఏర్పాటుచేసిన బాలాజీ అనురాధ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను మంత్రి దామోదర్ రాజనర్సింహ స్థానిక ఎంపీ సురేష్ షెట్కర్, శాసనసభ్యులు డా. సంజీవరెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని అన్ని విభాగాలను మంత్రి పరిశీలించారు. నారాయణఖేడ్ ప్రాంత ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన ఆసుపత్రి నిర్వాహకులను మంత్రి అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యత ఇస్తుందన్నారు జిల్లా స్థాయిలోనే 90 శాతం వైద్య చికిత్సలకు సేవలు అందుబాటులో ఉండేలా ప్రభుత్వ ఆసుపత్రులను, ప్రజా వైద్య, ఆరోగ్య సేవలను బలోపేతం చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో అందిస్తున్న సేవలకు ప్రజల్లో ఆదరణ పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్, నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ హరిణి, ఆసుపత్రి నిర్వాహకులు డాక్టర్ పట్లోళ్ల అనురాగ్ రెడ్డి, డాక్టర్ కే శ్రీధర్, స్థానిక ప్రజా ప్రతినిధులు, ఆస్పత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# కమీషన్ల సర్కార్

మొదటి పేజీ తరువాయి...

తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక విద్యావ్యవస్థ కుప్పకూలిందని.. విద్యార్థులు, యువత తీవ్ర ఆందోళనలో ఉన్నారని రాంచందర్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.

దాదాపు 20 లక్షల మంది విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు రూ. 12,000 కోట్లకు చేరాయన్నారు. గత ప్రభుత్వం రూ. 8,000 కోట్ల బకాయిలు పెడితే, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దానికి మరో రూ.4,000 కోట్లు అదనంగా పెంచిందన్నారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో కళాశాలలు అధ్యాపకులకు జీతాలు ఇవ్వలేకపోతున్నాయని, విద్యార్థుల ఒరిజినల్ సర్టిఫికెట్లను నిలిపివేస్తున్నాయని పేర్కొన్నారు. ఫీజు బకాయిలపై హైకోర్టు చీవాట్లు పెట్టినా పైసా విదల్చడం లేదని మండిపడ్డారు.

ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమ, మంగళవారం రెండు రోజులు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ తలపెట్టిన దీక్షకు ప్రభుత్వం అనుమతి నిరాకరించిందన్నారు. ఇందుకు సంబంధించి పోలీసుల ద్వారా లెటర్ పంపిందని రాంచందర్ రావు పేర్కొన్నారు. పోలీసుల ఆంక్షలకు భయపడేది లేదని, నిరాహార దీక్ష చేపట్టి తీరుతామని స్పష్టం చేశారు. విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ ఉద్యమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

**రాహుల్‌కు రాష్ట్రంలో అడుగుపెట్టే హక్కు లేదు**

ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీకి తెలంగాణలో అడుగుపెట్టే నైతిక హక్కు లేదని రాంచందర్ రావు పేర్కొన్నారు. ఎన్నికల వేళ తెలంగాణ విద్యార్థులకు 'యూత్ డిక్లరేషన్' పేరుతో హామీలిచ్చి, అధికారంలోకి వచ్చాక రాహుల్‌గాంధీ, కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు. పాలిటెక్నిక్ విద్యార్థులపై లాఠీచార్జీలు జరుగుతున్నాయని, ఆయుష్ విద్యార్థులు స్కాలర్‌పిష్ కోసం పోరాటం చేస్తున్నారని, అయినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు.
పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై మాట్లాడకుండా విదేశాలకు పారిపోతూ, రోడ్లపై డ్రామాలు చేసే రాహుల్‌గాంధీకి దమ్ముంటే హైదరాబాద్‌కు వచ్చి విద్యార్థుల సమస్యలపై సమాధానం చెప్పాలని సవాల్ విసిరారు. తెలంగాణ విద్యార్థులు రాహుల్‌గాంధీని నిలదీసేందుకు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. జెన్‌జీ వంటి పదజాలాలు అర్బన్ నక్సల్స్, అల్ట్రా-లెఫ్ట్ భావజాలం సృష్టించినవని, దేశంలో ఉన్నది కేవలం 'యువ భారత్' మాత్రమేనని రాంచందర్‌రావు స్పష్టం చేశారు.

**నెల రోజులు సేవా కార్యక్రమాలు**

ప్రధాని నరేంద్ర మోదీ 13 ఏళ్లు గుజరాత్ ముఖ్యమంత్రిగా, 12 ఏళ్లు ప్రధానిగా మొత్తం 25 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా సెప్టెంబర్ 17 (మోదీ జన్మదినం, తెలంగాణ విమోచన దినం) నుంచి అక్టోబర్ 17వ తేదీ వరకు నెల రోజుల పాటు ప్రతి గ్రామం, మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో 'మోదీ 25 సేవా సంకల్ప్ అభియాన్' పేరిట సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు రాంచందర్‌రావు వెల్లడించారు. రక్తదాన శిబిరాలు, స్వచ్ఛ భారత్, వ్యాసరచన, చిత్రలేఖన పోటీలతో పాటు పీఎం కిసాన్, పీఎం ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్ వంటి కేంద్ర సంక్షేమ పథకాల ఫలాలను లబ్ధిదారులకు వివరించనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఢిల్లీ సమావేశంలో ప్రధాని మోదీ నాలుగు గంటల పాటు రాష్ట్ర నేతలతో సమావేశమై దిశానిర్దేశం చేశారని, పార్టీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్ సంస్థాగత పటిష్టతపై సూచనలు ఇచ్చారని రాంచందర్ రావు తెలిపారు.

# డీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపికకు సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం

## ఏఐసీసీ కార్యదర్శి రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ పి.వి. మోహన్

శంషాబాద్, ఆగస్టు 23, (ప్రజా కలం)

రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) నూతన అధ్యక్షుడి ఎంపిక ప్రక్రియలో భాగంగా, ఏఐసీసీ సూచనల మేరకు సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకుంటున్నామని కర్ణాటక ఎమ్మెల్సీ, ఏఐసీసీ కార్యదర్శి మరియు రంగారెడ్డి జిల్లా అబ్జర్వర్ పి.వి. మోహన్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో శంషాబాద్ మండలం తండుపల్లి గ్రామంలోని మనస్వి గార్డెన్స్‌లో రాజేంద్రనగర్ అసెంబ్లీ




నియోజకవర్గ స్థాయి సంస్థాగత సంప్రదింపుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.వి. మోహన్ మాట్లాడుతూ, ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ ఆలోచనలు, మార్గదర్శకత్వంలో కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడమే సంఘటన్ సృజన్ అభియాన్ ప్రధాన లక్ష్యమన్నారు. రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ, అందరినీ కలుపుకుని ముందుకు సాగడమే కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలని పేర్కొన్నారు.సంఘటన్ సృజన్ అభియాన్ ద్వారా బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీని మరింత పటిష్టం చేసి, ప్రజలకు చేరువైన బలమైన సంస్థాగత నిర్మాణాన్ని ఏర్పాటు చేయడమే లక్ష్యమని పి.వి. మోహన్ తెలిపారు. డీసీసీ నూతన అధ్యక్షుడి ఎంపికలో క్షేత్రస్థాయి నాయకులు, కార్యకర్తల అభిప్రాయాలకు పూర్తి ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. పార్టీని సమర్థవంతంగా ముందుకు నడిపించే, అందరినీ కలుపుకుని పనిచేసే నాయకత్వాన్ని పారదర్శకమైన విధానంలో ఎంపిక చేస్తామని అన్నారు.ఈ సమావేశంలో టీపీసీసీ అబ్జర్వర్లు, తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి, సత్తుపల్లి శాసనసభ్యులు డా. మట్టా రాగమయి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఇ.వి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.డీసీసీ అధ్యక్ష పదవి కోసం పోటీలో ఉన్న అభ్యర్థులు సమావేశానికి హాజరై తమ అభిప్రాయాలు, పార్టీ అభివృద్ధికి సంబంధించిన సూచనలు తెలియజేశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన ఎన్ఎస్‌యూఐ, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు, జిల్లా కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల కనీస వేతనాలు అమలు చేయాలి

## కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరాటమే మార్గం

సంగారెడ్డి ప్రతినిధి
ఆగస్టు 23( ప్రజా కలం):

కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరాటమే మార్గమని పెరిగిన ధరలు కనుగుణంగా కనీస వేతనాలు పెంచాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి, ఎస్, రావు అన్నారు. ఆదివారం కేవల్ కిషన్ భవన్లో సీఐటీయూ జిల్లా రాజకీయ శిక్షణ తరగతులు ప్రారంభిస్తూ ఆయన మాట్లాడడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.రావు మాట్లాడుతూ కార్మిక వర్గంపై బీజేపీ 10 సంవత్సరాలుగా యుద్ధం చేస్తున్నాద కనీస వేతనం ఆక్ట్రాయుడు కమిటీ తీర్మానం ప్రకారం 26,000 చెల్లిస్తే తప్ప సగటు కార్మికుడు బ్రతకలేడని ఎన్నిసార్లు కేంద్ర ప్రభుత్వానికి మొరపెట్టుకున్న వేతనాలు పెంచలేదు. కానీ ఫ్లోర్ లెవెల్ మినిమం వేజ్ రోజుకు 178 రూపాయలు గా బిజెపి నిర్వహించడం దారుణం కార్పొరేట్ల ప్రయోజనాల కోసం 29 కార్మిక చట్టాలను సవరించి, నాలుగు లేబర్ కోడ్ లుగా తెచ్చింది. ఈ కోడ్




ల వల్ల కార్మికులు సంఘాలు పెట్టుకునే హక్కు కోల్పోతారు. సమ్మె హక్కు కాలరాయబడింది. 8 గంటల పని 12 గంటలకు మార్చారు. కోట్లాదిమంది అసంఘటితరంగా కార్మికులకు వర్తించే ఈపీఎఫ్ పెన్షన్ నెలకు పదివేలు పెంచాలని బిజెపికి మనసొప్పడం లేదు. ప్రభుత్వ ఉద్యోగులకు కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ పునరుద్ధరించడానికి అంగీకరించడం లేదు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించడం లేదు. 2022 విద్యుత్ సవరణ చట్టాన్ని తెచ్చి ప్రభుత్వం తన బాధ్యత నుండి తప్పుకొని కార్పొరేట్ విద్యుత్ కంపెనీలకు వేల కోట్ల లాభాలు కట్టబెట్టేందుకు తెగబడింది.

ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణకు బాటలు వేసింది. గడచిన పదేళ్లలో 1,30,000 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. 2017 లో మోడీ పార్లమెంటు సాక్షిగా కనీసం మద్దతు హామీ ఇచ్చి అమలు మార్చారు. ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానన్న హామీ ఉలక్కి అయింది. 30 లక్షల ఖాళీలు ఉన్నాయి. భర్తీ లేదు. 90% నిరుద్యోగం పెరిగింది. 100 రోజుల్లో ధరలు తగ్గిస్తానని, పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్, నిత్యవసర వస్తువుల చార్జీలు విపరీతంగా పెంచారు.

నల్లధనాన్ని వెనక్కి తెచ్చి పేదల బ్యాంక్ అకౌంట్లో 15 లక్షలు డిపాజిట్ చేస్తానన్న వాగ్దానం మర్చిపోయింది. హిందూ- ముస్లింలు ఘర్షణలు పెంచుతున్నది. ఎలక్షన్ బాండ్స్ 16 వేల కోట్ల రూపాయలు వస్తే అందులో 8262 కోట్ల రూపాయలు కేవలం బిజెపి ఖాతాలో పడింది. రాజ్యాంగ సంస్థలను దుర్వినియోగం చేస్తున్నది. బిజెపి కార్మిక ప్రజావ్యతిరేక విధానాలపై ప్రశ్నిస్తున్న ప్రతిపక్ష పార్టీలను ప్రజాసంఘాలను నిర్బంధిస్తున్నది. ప్రశ్నించే వారిపై ఉపలాంటి క్రూరమైన చట్టాలను ప్రయోగించి నిర్బంధిస్తున్నది. ఈడి ,సిబిఐ, ఈసి,ఐటి ఉంటి చట్టబద్ధ సంస్థలను తన రాజకీయ ప్రత్యర్థులను దెబ్బతీసేందుకు దుర్వినియోగ పరుస్తున్నది బీజేపీకి ఓట్లు పెరిగిన, సీట్లు పెరిగిన ప్రమాదమే అన్నారు. బిజెపి గెలవడం అంటే రాబోయే కాలంలో కార్మికులకు సంఘాలు ఉండవు. సమ్మె హక్కు ఉండదు. పోరాడే హక్కు ఉండదు. కనీస వేతనాలు ఉండవు. గతంలో ఉన్న జీతాలు తగ్గిస్తారు. ధరలు పెంచుతారు. పెట్టుబడిదారులకు లాభాలు, కార్మికులకు, రైతు, కూలీలకు బారాలు పెంచుతారు. ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం, యాదగిరి, విద్యాసాగర్, రమేష్ జిల్లా ఉపాధ్యక్షులు, నాగేశ్వరావు జిల్లా నాయకులు యేసు మని, సువర్ణ, సునీత,లక్ష్మి ప్రియ, వీరమణి, లక్ష్మణ్ యాదయ్య, తదితరులు పాల్గొన్నారు

# శరవేగంగా రతన్ టాటా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం

**- కాంగ్రెస్ ప్రభుత్వం రూ. 4030 కోట్లు కేటాయింపు**
**-మొదటి దశ 19.2 కిలోమీటర్లు**
**రాచలూరు నుండి మీర్ ఖాన్ పేట్ వరకు రూ. 1665 కోట్లు**
**-రెండో దశ పనులు మీరు ఖాన్ పేట నుంచి**
**ఆమనగల్ వరకు 22. 3 కిలోమీటర్లకు రూ. 2365 కోట్లు కేటాయింపు**
**-మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**



మహేశ్వరం, ఆగస్టు 23, (ప్రజా కలం)

ఫ్యూచర్ సిటీ గ్రీన్‌ఫీల్డ్ రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని మాజీ శాసనసభ్యులు, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం రాచలూరు నుండి మీర్ఖన్ పేట్ వరకు నిర్మించ తలపెట్టిన 300 ఫీట్ల రతన్ టాటా గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణం పనులను కేఎల్ఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన ఆయాచోట్ల పనులను పరిశీలించి స్థానిక నేతలతో మాట్లాడి సమస్య లను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు పనులు అభివృద్ధికి కొత్త బాటఅని పేర్కొన్నారు.మన ప్రాంత అభివృద్ధిలో రహదారుల నిర్మాణం అత్యంత కీలకమైనదని ముఖ్యంగా రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు పూర్తయితే ప్రజలకు ప్రయాణ సౌకర్యం మెరుగుపడటంతో పాటు, పారిశ్రామిక అభివృద్ధి, ఉపాధి అవకాశాలు, రియల్ ఎస్టేట్ మరియు వ్యాపార కార్యకలాపాలకు కూడా ఊతం లభిస్తుందన్నారు.ఈ రహదారి నిర్మాణానికి అవసరమైన బడ్జెట్‌ను సమర్థవంతంగా కేటాయించి, నిధులను దశలవారీగా విడుదల చేసి, పనులను వేగవంతం చేస్తుందన్నారు. పనులు ఆలస్యం కాకుండా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు అంటే కేవలం ఒక రహదారి కాదు ఇది భవిష్యత్ తరాలకు మౌలిక వసతుల బాట గ్రామాలు, పట్టణాలు, పరిశ్రమలు, విద్యా సంస్థలు, వ్యాపార కేంద్రాలను అనుసంధానం చేసే ఈ రహదారి ప్రాంత ఆర్థిక ప్రగతికి ఒక ప్రధాన వేదికగా నిలుస్తుందని వెల్లడించారు. ప్రభుత్వం అవసరమైన బడ్జెట్‌ను కేటాయించి, భూసేకరణ, అనుమతులు, టెండర్లు వంటి ప్రక్రియలను వేగవంతం చేసి, నిర్ణీత సమయంలో నాణ్యతతో పనులను పూర్తి చేయాడానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు.అభివృద్ధి అంటే మాటలు కాదు ప్రజలకు ఉపయోగపడే మౌలిక వసతులు కల్పించడమే నిజమైన అభివృద్ధి. రతన్ టాటా గ్రీన్‌ఫీల్డ్ రోడ్డు త్వరగా పూర్తయితే మన ప్రాంత భవిష్యత్తు మరింత వేగంగా ముందుకు సాగుతుందన్నారు.

# ఎంపీడీవో కార్యాలయ భవనానికి నిధులు మంజూరు చేయాలని వినతి.

దుబ్బాక ప్రజాకలం ఆగష్టు 23.

రాయపోల్ మండలం ఏర్పడి పదేళ్లు గడుస్తున్నా ఇప్పటివరకు ఎంపీడీవో కార్యాలయానికి సొంత భవనం లేకపోవడంతో ప్రజలు, అధికారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రాయపోల్ సర్పంచ్ మాసంపల్లి రాజు, బీజేపీ మండల అధ్యక్షుడు మంకిడి స్వామి తెలిపారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాద్‌లో మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావును కలిసి వినతిపత్రం అందజేశారు. ఎంపీడీవో కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలం ఏర్పడిన నాటి నుంచి సొంత కార్యాలయ భవనం లేకపోవడంతో పరిపాలనా పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల కోసం కార్యాలయానికి వచ్చే ప్రజలకు అవసరమైన సౌకర్యాలు లేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. రాయపోల్ మండల అభివృద్ధిని



దృష్టిలో ఉంచుకుని తక్షణమే ఎంపీడీవో కార్యాలయ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి, మాజీ వైసీపీ పి. రాజిరెడ్డి, ఉప సర్పంచ్ వీరేష్, బీజేపీ నాయకులు ఎక్కాల మల్లేష్, కర్రోళ్ల కృష్ణ, రొయ్యల శ్రీను, రాజుగారి రాజాగౌడ్, నర్సింలు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మట్టి వినాయక విగ్రహాలతో పర్యావరణ పరిరక్షణ

**-మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలి**
**బిజెపి ఎండోమెంట్ సెల్ జిల్లా కన్వీనర్ కాశమైన సందీప్ కుమార్**

గజ్వేల్:23 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

వినాయక చవితి సందర్భంగా గజ్వేల్--ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో ఏర్పాటు చేసిన మట్టి వినాయక విగ్రహాలను బీజేపీ ఎండోమెంట్ సెల్ సిద్ధిపేట జిల్లా కన్వీనర్ కాశమైన సందీప్ కుమార్ సందర్శించారు.కొలిచెలిమె స్వామి ఆహ్వానం మేరకు ఆయన విగ్రహాలను పరిశీలించారు.ఈ సందర్భంగా సందీప్ కుమార్ మాట్లాడుతూ ఇంటిగ్రేటెడ్



మార్కెట్‌లో చిన్న మట్టి వినాయక విగ్రహాల నుంచి భారీ విగ్రహాల 7 పీట్ల వరకు పెద్ద సంఖ్యలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.ప్రజలందరూ మట్టి వినాయక విగ్రహాలను ఏర్పాటు చేసి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు.రసాయనాలు, కెమికల్ రంగులతో తయారు చేసిన విగ్రహాలను చెరువుల్లో నిమజ్జనం చేయడం వల్ల నీటి కాలుష్యం ఏర్పడి చేపలు,ఇతర జలచరాలు మృత్యువాత పడే ప్రమాదం ఉందన్నారు.చెరువుల నీటిని తాగే ఆవులు,ఇతర పశువులు కూడా అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని తెలిపారు.దీని ప్రభావం చెరువులు,పశుసంపదపై ఆధారపడే రైతులపై పడుతుందని పేర్కొన్నారు.పర్యావరణాన్ని, చెరువులను,జలచరాలను కాపాడేందుకు మట్టి వినాయక విగ్రహాల వినియోగాన్ని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని సందీప్ కుమార్ పిలుపునిచ్చారు.మట్టి విగ్రహాల తయారీదారులను ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణలో ప్రజలు భాగస్వాములు కావాలని కోరారు.

# తెలంగాణ రక్షణ సేనలోకి బీజేపీ నాయకుల చేరికలు

గజ్వేల్:23 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

తెలంగాణ రక్షణ సేన గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ కొట్టాల యాదగిరి సమక్షంలో గజ్వేల్ మండల బీసీ సంఘం నాయకులు,పలువురు యువకులు బీజేపీని వీడి తెలంగాణ రక్షణ సేనలో చేరారు. ఈ సందర్భంగా కొట్టాల యాదగిరి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా కొట్టాల యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత బడుగు,బలహీన వర్గాల అభివృద్ధి,సామాజిక న్యాయం కోసం పార్టీని ఏర్పాటు చేశారని తెలిపారు.బడుగు,బలహీన వర్గాల హక్కుల కోసం తెలంగాణ రక్షణ సేన నిరంతరం పోరాడుతుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక న్యాయం కోసం అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.గజ్వేల్ మండల బీసీ సంఘం అధ్యక్షుడు వల్లపు నర్సింలు, సంగయ్య,నరేష్ తదితరులు బీజేపీని వీడి తెలంగాణ రక్షణ సేనలో చేరారు.ప్రజా సమస్యల పరిష్కారం,సామాజిక న్యాయం కోసం తెలంగాణ రక్షణ సేనతో కలిసి పనిచేస్తామని నూతనంగా పార్టీలో చేరిన నాయకులు తెలిపారు.



## చిన్నారిపై కామాంధుడి

# దారుణం

### ఆరు నెలలుగా అత్యాచారం

### 62 ఏళ్ల వ్యక్తిపై కేసు నమోదు



**మెట్‌పల్లి: (కోరుట్ల) ప్రతినిధి ఆగస్టు 23(ప్రజా కలం):**

మెట్‌పల్లి పట్టణంలో 13 ఏళ్ల బాలికపై లైంగిక దాడికి పాల్పడి నట్లు ఆరోపణలు రావడంతో 62 ఏళ్ల వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. పట్టణంలో సంచలనం సృష్టించిన కేసు సంబంధించి పోలీసు లు వెల్లడించిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన (62) ఏళ్ల వ్యక్తి బాలికకు డబ్బులు ఇస్తానని ఆశ చూపి ప్రలోభపెట్టి, గత ఆరు నెలలుగా పలుమార్లు లైంగికంగా దాడి చేసినట్లు బాలిక తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. మైనర్ పై లైంగిక దాడి వల్ల బాలిక గర్భం దాల్చినట్లు మైనర్ బాలిక తల్లి పోలీసులను ఆశ్రయించగా, ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. బాలిక వాంగ్మూలం తదితర వివరాలను పోలీసులు సేకరిస్తున్నారు. ఈ కేసులో నిందితుడిపై పోక్సో చట్టంతో పాటు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కేసుకు సంబంధించిన మరిన్ని వివరాలను పోలీసులు దర్యాప్తు అనంతరం వెల్లడించే అవకాశం ఉంది. అయితే చిన్నారిపై జరిగిన లైంగిక దాడి సున్నితమైన అంశంగా పోలీసులు గోప్యతను పాటిస్తూ దర్యాప్తు చేస్తున్నారు. కాగ లైంగిక దాడి వల్ల గర్భం దాల్చిన మైనర్ బాలికకు వైద్యపరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలుస్తుంది.

## ఆర్ఎంపి పిఎంపి మండల అధ్యక్షులు గా మల్లేష్ గౌడ్

ఎండపల్లి, ఆగస్టు 23 : ( ప్రజా కలం ప్రతినిధి ) మండల ఆర్ఎంపి పిఎంపి అసోసియేషన్ నూతన అధ్యక్షులు గా గుల్లకోట గ్రామానికి చెందిన గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ భారీ మెజారిటీ తో గెలిపోందారు. శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవా లయం వద్ద జరిగిన ఈ ఎన్నికలలో జిల్లా అసోసి యేషన్ వారు వచ్చి ఈ



ఎన్నికలునిర్వహించారు. మొత్తం 50 ఓట్లు పోల్ అవ్వగా గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ కు 37 ఓట్లు వచ్చాయి పోటీలో వున్న నస్పూరి మల్లేష్ కి 13 ఓట్లు వచ్చాయి. గాజుల విజయ్ కి సమానంగా ఓట్లు రాగా టాస్ తో ప్రధాన కార్యదర్శి గా గాజుల విజయ్ గెలు పొందడం జరిగింది. కోశా ధికారిగా దాసరి భీమయ్య 12 ఓట్లతో గెలిపోందినారు. ఈ సందర్భంగా అధ్యక్షులు గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ నూతన మండలంలో ఆర్ఎంపీ పీఎంపీ అసోసియేషన్ సంఘ భవనానికి భూమి తీసుకొని బిల్డింగ్ నిర్మిస్తా నని మల్లేష్ గౌడ్ హామీ ఇచ్చారు. ఆర్ఎంపి పిఎంపి ఐక్యత కు పాటు పడుతా నని నన్ను గెలిపించిన ఎండపల్లి ఆర్ఎంపి పిఎంపి వైద్యులకు కృతజ్ఞతలు తెలిపారు. వెల్గటూర్ మండల ఆర్ఎంపి అసోసియేషన్ లో 10 సంవత్సరాలు నుంచి మండల అధ్యక్షులు గా సేవలు చేసి ఇప్పుడు నూతన ఎండపల్లి మండల ఆర్ఎంపి, పిఎంపి అసోసి యేషన్ మొదటి మండల అధ్యక్షులు గా గెలిపొంది నట్లు గొల్లపెల్లి మల్లేష్ గౌడ్ తెలిపారు.

## సొంత ఇల్లు అనేది కేవలం ఒక కల మాత్రమే కాదు అది వారి ఆత్మగౌరవానికి ప్రతీక

### కొలన్ గూడ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి

కందుకూరు, ఆగస్టు 23, (ప్రజా కలం)

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల కళ్ల లో ఆనందం చూస్తున్నామని మాజీ శాసనసభ్యులు, మహేశ్వరం అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ఆదివారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం కొలన్ గూడ గ్రామం లో ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల ఇళ్ల ను కే ఎల్ ఆర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ నాకు ఎంతో ఆనందంగా ఉంది,పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇల్లు అనేది కేవలం ఒక కల మాత్రమే కాదు అది వారి ఆత్మగౌరవానికి ప్రతీక. ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇంటి కోసం ఎదురుచూస్తున్న కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ఒక గొప్ప భరోసాగా నిలుస్తోందని ప్రతి పేద కుటుంబానికి సొంత ఇల్లు ఉండాలి అనే లక్ష్యంతో అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం ఇళ్ల నిర్మాణానికి సహాయం అందిస్తోందన్నారు. సొంత ఇంటి గడప తొక్కాలన్న పేదల కలను నిజం చేయడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఇల్లు లేని ప్రతి అర్హత కలిగిన కుటుంబానికి పారదర్శకంగా, న్యాయంగా లబ్ధి అందేలా చూడాలని రాజకీయాలు, వివక్షలకు తావులేకుండా నిజమైన అర్హులకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందాలని...ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్న ప్రతి కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలన్నారు. ఆ ఇంట్లో పిల్లలు మంచి విద్యను అభ్యసించి ఉన్నత స్థాయికి ఎదగాలి ఆ కుటుంబం ఆర్థికంగా, సామాజికంగా మరింత బలపడాలని ఆకాంక్షించారు.ఇల్లు అంటే నాలుగు గోడలు కాదు ఒక కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవం, భవిష్యత్తుపై నమ్మకం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు ప్రతి అర్హ కుటుంబానికి సొంత ఇంటి కల నెరవేరాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నన్నారు. కోలాన్ గూడలో ఇందిరమ్మ లబ్ధిదారులు గోరిబీ, పర్వీన్, మానస, పోచమ్మ, పద్మ తదితరులు కాంగ్రెస్ ప్రభుత్వం, కే ఎల్ ఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి,మహేశ్వరశీ అసెంబ్లీ నియోజకవర్గం సీనియర్ నాయకులు, కార్యకర్తలు, దేవాలయం కమిటీ డైరెక్టర్లు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రామక్క హంతకులపై కఠిన చర్యలు తీసుకోవాలి

### - మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి



**జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 23(ప్రజాకలం):**

జగిత్యాల రూరల్ మండలం తిమ్మాపూర్ గ్రామ శివారులో రామక్క అనే మహిళ అనుమానాస్పదంగా మృతి చెందిన ఘటనపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆదివారం సంఘటనా స్థలాన్ని సందర్శించి ఘటనకు సంబంధించిన వివరాలను తెలుసుకున్నారు. రామక్క గ్రామ పారిశుద్ధ్య పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తోందని, రోజువారీ కూలీ పనుల్లో భాగంగా ఉదయం 4 గంటల సమయంలో పనికి వెళ్తున్న సమయంలో ఈ ఘటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారని జీవన్‌రెడ్డి తెలిపారు. ఘటన అత్యంత దురదృష్టకరమని, సమాజంలో మానవత్వ విలువలు కనుమరుగవుతున్నాయనడానికి ఇలాంటి ఘటనలు నిదర్శనమని ఆవేదన వ్యక్తం చేశారు.

రామక్క మృతిపై పూర్తి స్థాయిలో దర్యాప్తు చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురా వాలని ఆయన పోలీసులను కోరారు. పోస్టుమార్టం అనంతరం మృతికి గల అసలు కారణాలు స్పష్టమవుతాయని తెలిపారు. ప్రాథమికంగా హత్య జరిగి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తమవుతున్నప్పటికీ, పోస్టుమార్టం నివేదిక, పోలీసుల దర్యాప్తు అనంతరం పూర్తి వాస్తవాలు వెల్లడవుతాయని పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు భవిష్యత్‌లో పునరావృతం కాకుండా నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ కూలీలు, రోజువారీ కూలీలుగా జీవనం సాగించే మహిళలకు భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. రామక్క మృతితో తిమ్మాపూర్ గ్రామంలో తీవ్ర ఆందోళన నెలకొందని, దళిత వర్గాలకు చెందిన నిరుపేదలు, కూలీలు భయాందోళనలకు గురవుతున్నారని తెలిపారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని, పోలీసులు కేసును అత్యంత ప్రాధాన్యతతో దర్యాప్తు చేసి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.పోస్టుమార్టం అనంతరం రామక్క అంతిమ కార్యక్రమాలను నిర్వహించేందుకు అవసరమైన ఆర్థిక సహాయాన్ని తాటిపర్తి జీవన్‌రెడ్డి అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## చందుర్తి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

-ప్రమాదంలో భార్య భర్తల మృతి -రుద్రంగి లో విచాధఛాయలు

-హల్దీ వేడుకకు వెళ్తుండగా విషాదం.. ఒకే కుటుంబానికి చెందిన ఆరుగురికి ప్రమాదం

-కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వారిని కరీంనగర్ ఆసుపత్రికి తరలింపు

-వేములవాడ ఏరియా ఆసుపత్రిలో ఇద్దరికి చికిత్స.. క్షతగాత్రుల్లో చిన్నారి



**రుద్రంగి, ఆగష్టు 23, (ప్రజాకలం ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. రుద్రంగి మండల కేంద్రంలోని ఒక కుటుంబం కారులో చందుర్తిలో నిర్వహించే హల్దీ వేడుకకు వెళ్తుండగా లింగంపేట శివారులో గల పెద్దమ్మ ఆలయ మూల మలుపు వద్ద కారు అదుపుతప్పి కందకంలోకి దూసుకెళ్ళిన సంఘటనలో మహిళ మృతి చెందగా చికిత్స పొందుతూ మరొకరు మృతి చెందారు. స్థానికుల కథనం ప్రకారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రానికి చెందిన షాదుల్లా కుటుంబ సభ్యులు కారులో చందూర్తిలో జరిగే వివాహ వేడుకలకు వేళ్తుండగా లింగంపేట గ్రామ శివారులోని పెద్దమ్మ ఆలయ సమీపంలోని మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి కందకంలోకి దూసుకెళ్ళింది. ఈ ప్రమాదంలో చిన్నారితో సహా ఐదుగురికి తీవ్ర గాయలవ్వండంతో 108 అంబులెన్సు సహాయంతో వేములవాడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సంఘటనలో భార్య సమీన ( 40), భర్త షాదుల్లా (45) చికిత్స పొందుతూ మృతి చెందగా చిన్నారి తో సహ నలుగురు చికిత్స పొందుతున్నారు. ప్రమాద సంఘటన స్థలానికి చేరుకున్న చందూర్తి ఎస్ఐ రమేష్ విచారణ జరుపుతున్నారు. ప్రమాదంలో భర్య భర్తలు మృతి చెందడంతో రుద్రంగిలో విచాదఛాయలు అలుముకున్నాయి. వీరికి ముగ్గురు కుమారులు ఉన్నారు. మృతుల కుంటుంబాన్ని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాన్ పరమార్శించి అంతక్రియల్లో పాల్గొన్నారు

## బీహార్ కు చెందిన వ్యక్తి గంజాయి అమ్ముతుండ గా పట్టుకున్న పోలీసులు

### -కేసు నమోదు చేసిన ఇబ్రహీంపట్నం ఎస్సై జి నవీన్ కుమార్...

ఇబ్రహీంపట్నం ఆగస్టు : 23 ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మెట్పల్లి డిఎస్పి రాములు సూచనల మేరకు మెట్పల్లి సీఐ సురేష్ బాబు ఆధ్వర్యం లో ఇబ్రహీం పట్నం ఎస్సై జి నవీన్ కుమార్ పోలీస్ సిబ్బంది తో కలిసి టీంను ఫామ్ చేసి గంజాయి అమ్ముతున్న వారిని పట్టుకునే ప్రయత్నం లో తేదీ 23.08.2026 రోజున బీహార్ రాష్ట్రానికి చెందిన సాగర్ కుమార్ తండ్రి కమల్ కిషోర్ బహార్ద్దార్,వయస్సు19 సంవత్సరాలు అను వ్యక్తి ఇబ్రహీంపట్నం వైపు గంజాయి అమ్ముటకు వస్తున్నాడు అనే నమ్మదగిన సమాచారం మేరకు ఆ వ్యక్తి కోసం కాపు కాస్తుండగ మెట్పల్లి నుండి ఆర్టీసీ బస్సు లో ఇబ్రహీం పట్నం వచ్చిన నిందితుడు సాగర్ కుమార్ ని ఇబ్రహీం పట్నం బస్టాండ్ లో పట్టు కొని అతని విచారించగా అతను నాలుగు నెలలుగా మెట్పల్లి పట్టణంలో ఒక రూమ్ అద్దెకి తీసుకొని అతని తండ్రి, అతని స్నేహితుడి తో కలిసి ఉంటూ రోజువారిగా హమాలి పని చేసుకుంటూ జీవిస్తున్నాడు. బీహార్ నుంచి గంజాయిని తీసు కొచ్చి గత కొంతకాలంగా మెట్పల్లి పట్టణ పరిసర ప్రాంతాల్లో గల వ్యక్తులకు అమ్ముతున్నాడు అనీ, అదే క్రమంలో పది రోజుల క్రితం బీహార్ కి వెళ్లి ఒక కిలో గంజాయిని తీసుకొచ్చి మెట్పల్లి పరిసర ప్రాంతాల్లో అమ్మగా మిగిలిన 300 గ్రాముల గంజాయిని ఇబ్రహీంపట్నం మండల పరిసర ప్రాంతాల్లో అవ సరం ఉన్న వ్యక్తులకు అమ్ముదామని మెట్పల్లిలో ఆర్టీసీ బస్సు ఎక్కి ఇబ్రహీం పట్నం బస్టాండ్ లో ప్రభుత్వ నిషేధిత




గంజాయి తో దిగినానని ఒప్పుకోగా అతని అదుపులోకి తీసుకొని అతని వద్ద గల 300 గ్రాముల ఎండు గంజాయి, ఒక మొబైల్ ఫోన్ లను సీజ్ చేసి అతని పైన కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించనైనది. ఇట్టి ఆపరేషన్ లో ఇబ్రహీం పట్నం ఎస్సై జి నవీన్ కుమార్, పోలీస్ సిబ్బంది సంతోష్ కుమార్, ప్రశాంత్ చైతన్య, మహేందర్ లో చాకచక్యంగా నిందితుడిని పట్టుకున్నారని మెట్పల్లి సీఐ బి సురేష్ బాబు ఇబ్రహీంపట్నం ఎస్సై జి నవీన్ కుమార్. కానిస్టేబుల్ సంతోష్ కుమార్, ప్రశాంత్ చైతన్య, మహేందర్ లను అభినందించినారు. ఇకపై ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు గ్రామాల్లో యువత ప్రభుత్వాన్ని నిషేధిత గంజాయిని సరఫరా చేసిన లేదా గంజాయి తాగు తున్నట్లుగా సమాచారం వచ్చిన అట్టి వ్యక్తులపై కేసులు నమోదు చేయడం జరుగుతుందని మెట్పల్లి సిఐ బి.సురేష్ బాబు ఇబ్రహీంపట్నం ఎస్సై జి నవీన్ కుమార్ హెచ్చరించినారు.



## ఓరుగంటి రమణారావు జన్మదిన వేడుకలు

జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 23 (ప్రజాకలం)

రిటైర్డ్ టీఎస్ఆర్టీసీ ఉద్యోగుల సంఘం జగిత్యాల జిల్లా, జోనల్ గౌరవాధ్యక్షులు, ఓరుగంటి రమణారావు జన్మదిన వేడుకలను ఆదివారం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి రమణారావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమణారావు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు జీవించాలని, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం మరింత సేవ చేయాలని ఆకాంక్షిస్తూ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జోనల్ అధ్యక్షులు తోగోటి గంగాధర్, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ కస్తూరి సుధాకర్, జగిత్యాల డిపో అధ్యక్షులు రాజేశం, కోశాధికారి ఎం.ఎల్. రెడ్డి, జిల్లా నాయకులు ముదిగంటి సంతోష్ రెడ్డి, పల్లెర్ల ప్రభాకర్, మారిశెట్టి బాలరాజు, దేవయ్య, వి.కె. రావు, దేవేందర్, ఎన్.ఆర్. చందర్, బి. పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో ఘనంగా ప్రపంచ జానపద దినోత్సవం

-ఉద్యమ కళాకారులకు తొలిసారిగా భాగస్వామ్యం..

-ఆనందం వ్యక్తం చేసిన కళాకారుల సంఘం నాయకులు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి:23ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

ప్రపంచ జానపద దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో తొలిసారిగా తెలంగాణ ఉద్యమ కళాకారులను భాగస్వామ్యం చేయడం ఆనందంగా ఉందని



ఉద్యమ నిరుద్యోగ కళాకారుల సంఘం రాష్ట్ర చైర్మన్ అనువోజు వెంకటేశం,జిల్లా అధ్యక్షుడు ఎర్రవెల్లి శ్రీనివాస్ తెలిపారు.సిద్దిపేట జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ నుంచి దుద్దిమల్లారెడ్డి ఫంక్షన్ హాల్ వరకు కళాకారులు ర్యాలీ నిర్వహించారు.అనంతరం ఎర్రవెల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో కళాకారులు సిద్దిపేటకు తరలివచ్చారని తెలిపారు. గతంలో కొంతమంది కళాకారులకు మాత్రమే సమాచారం అందించి,మిగతా వారిని విస్మరించేవారని అన్నారు.అయితే ఈసారి అన్ని వర్గాల కళాకారులను కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి ప్రపంచ జానపద దినోత్సవాన్ని కలిసికట్టుగా జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ నకిరేకంటి,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గజవెల్లి ప్రతాప్,రాష్ట్ర ఉపాధ్యక్షులు జవ్వాజి ప్రవీణ్,రాష్ట్ర కార్యదర్శి దాసు పిన్నింటి,రాష్ట్ర కమిటీ సభ్యులు ఉమాపతి కుంచం,శ్రీనివాస్, పిల్లిట్ల బుజంగం,సిద్దిపేట జిల్లా ప్రధాన కార్యదర్శి పరమేష్ చిన్నగుండవెల్లి, ప్రచార కార్యదర్శి రాజు చిన్నగుండవెల్లి, గౌరవ అధ్యక్షులు శ్యామ్ సుందర్, ఉపాధ్యక్షులు పాకాల భూపతి,రాజు, సంయుక్త కార్యదర్శులు ధనరేఖ బొల్లం, రాజేష్,సలహాదారులు ఇనుప సురేష్, శశిధర్, కోశాధికారి కందకట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.అలాగే సూర్యావంశీ,రాజు,శ్రీనివాస్,రేణుక, స్వాతి,అనూష,భాగ్య,చిన్నగుండవెల్లి మల్లేశం తదితర కళాకారులు పాల్గొన్నారు.



## వీరారెడ్డిపల్లి పంచాయతీ కార్యాలయానికి ఎంపీ ల్యాడ్స్ నిధులు కోరుతూ వినతి.

దుబ్బాక ప్రజాకలం ఆగష్టు 23.

రాయపోల్ మండలం వీరారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయ భవన నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నిధులు మంజూరు చేయాలని కోరుతూ గ్రామ బీజేపీ నాయకులు మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఎంపీ కార్యాలయంలో ఆయనను కలిసి తమ విజ్ఞప్తిని తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీకి సొంత కార్యాలయ భవనం లేకపోవడంతో ప్రస్తుతం తాత్కాలిక భవనంలో విధులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రజలకు పంచాయతీ సేవలను మెరుగ్గా అందించేందుకు సొంత భవనం అవసరమని, భవన నిర్మాణానికి ఎంపీ ల్యాడ్స్ నిధులు కేటాయించాలని కోరారు. గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులకు కూడా ఎంపీ నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తిపై ఎంపీ రఘునందన్‌రావు సానుకూలంగా స్పందించినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయపోల్ సర్పంచ్ మాసంపల్లి రాజు, బీజేపీ మండల అధ్యక్షుడు మంకిడి స్వామి, మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి, మాజీ వైస్ ఎంపీపీ రాజిరెడ్డి, రొయ్యల శ్రీనివాస్, కృష్ణ, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



# మృతురాలి కుటుంబానికి లయన్స్ క్లబ్ స్నేహ చేయూత

## ఆర్థిక సాయం, నెలకు సరిపడా నిత్యావసర సరుకుల అందజేత

గజ్వేల్ నియోజకవర్గం :23 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి )

గజ్వేల్ నియోజకవర్గం జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామానికి చెందిన జంగని భద్రమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు.విషయం



తెలుసుకున్న లయన్స్ క్లబ్ గజ్వేల్ స్నేహ అధ్యక్షులు డాక్టర్ కుమారస్వామి,కోశాధికారి దొంతుల సత్యనారాయణ, న్యాయవాది పార్థసారథి రాజు,దూబకుంట లక్ష్మయ్య, రిటైర్డ్ ఉపాధ్యాయులు గౌరయ్య ఆదివారం భద్రమ్మ కుటుంబాన్ని పరామర్శించారు.ఈ సందర్భంగా భద్రమ్మ మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కుటుంబానికి ఆర్థిక సాయంతో పాటు నెలకు సరిపడా నిత్యావసర సరుకులు,బియ్యం అందజేశారు.డాక్టర్ కుమారస్వామి మాట్లాడుతూ భద్రమ్మ కుటుంబాన్ని ఆదుకునేందుకు మానవతావాదులు ముందుకు రావాలని కోరారు.ఇంటికి పెద్ద దిక్కును కోల్పోవడంతో ఇద్దరు మహిళలు ఒంటరిగా మిగిలారని,ఆ కుటుంబానికి లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ సంపాదనలో కొంత భాగాన్ని పేద కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించేందుకు కేటాయించాలని సూచించారు.పేద కుటుంబాలకు సహాయం చేయడంలో ఎంతో సంతోషం, సంతృప్తి ఉంటుందని పేర్కొన్నారు.

# శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారి కళ్యాణం

## స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న గంగ రమేష్ లక్ష్మీ దంపతులు

గజ్వేల్: 23 ఆగస్టు 2026 (ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం శ్రావణమాసం పురస్కరించుకొని ఆలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం కన్నుల



పండుగగా నిర్వహించారు,స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో గంగ రమేష్ లక్ష్మీ దంపతులు పాల్గొని విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు శేషం శ్రీనివాసచార్యులు,ఉదయ్ ఆచార్యులు మాట్లాడుతూ అందరికీ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ శ్రావణమాసం పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రతిరోజు స్వామి వారి కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని స్వామివారి కల్యాణంలో పాల్గొనే దంపతులు ఆలయ కమిటీని సంప్రదించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు టిఎండి లక్ష్మణ్, ఉపాధ్యక్షులు మాందాల తిరుపతిరెడ్డి, నాయకులు దేవులపల్లి రాజారాం, అయిత సత్యనారాయణ,ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు భక్తులు తదితరులు పాల్గొన్నారు

# నేత్రదానం మహాదానం

## నేత్రదానంతో నలుగురికి చూపు ప్రసాదం: నంగునూరి సత్యనారాయణ

గజ్వేల్:23 ఆగస్టు 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

నేత్రదానం మహాదానమని కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ అన్నారు. గజ్వేల్‌కు చెందిన ఆర్యవైశ్యుడు నేతి ఆనందం ఆదివారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న నంగునూరి సత్యనారాయణ,ఇటిక్యాల మాజీ సర్పంచ్ రావికంటి చంద్రశేఖర్ మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. కుటుంబ సభ్యుల సమ్మతితో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి ఆసుపత్రి వైద్యుల పర్యవేక్షణలో నేతి ఆనందం నేత్రాలను సేకరించారు.ఈ సందర్భంగా నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ ఒక వ్యక్తి నేత్రదానం చేయడం ద్వారా మరో నలుగురు చూపులేని వారికి చూపు ప్రసాదించే అవకాశం ఉంటుందన్నారు. ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన పెంచుకుని, మరణానంతరం నేత్రదానం చేసేందుకు ముందుకు రావాలని కోరారు. నేత్రదానంతో పాటు అవయవదానంపై కూడా ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ కోశాధికారి దొంతుల సత్యనారాయణ,లయన్ డాక్టర్ స్రవంతి,బొమ్మ రమణ,నేతి ఆనంద్ సాగర్,హరిప్రసాద్,సంధ్య, నాగరాజు,లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ఆళ్లపల్లి-అనిశెట్టిపల్లి డబుల్ రోడ్డుకు నిధులు

## మంత్రి పొంగులేటి, ఎమ్మెల్యే పాయంకు కాంగ్రెస్ శ్రేణుల కృతజ్ఞతలు

ఆళ్లపల్లి, ఆగస్టు 23 (ప్రజాకలం)

ఆళ్లపల్లి–అనిశెట్టిపల్లి డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు కావడంతో ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమైంది. నిధుల మంజూరుకు కృషి చేసిన రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఆళ్లపల్లి మండల కేంద్రంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు.



అనంతరం స్వీట్లు పంచుకుని, బాణసంచా కాల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ,ఆళ్లపల్లి–అనిశెట్టిపల్లి రహదారి మండల ప్రజలు, రైతులు, వాహనదారులకు అత్యంత కీలకమైన రహదారి అని తెలిపారు. రహదారి ఇరుకుగా ఉండటంతో పాటు పలుచోట్ల దెబ్బతినడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ సమస్యను ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, డబుల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడం హర్షణీయమన్నారు.డబుల్ రోడ్డు నిర్మాణం పూర్తయితే మండలంలోని పలు గ్రామాలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, ప్రయాణ సౌకర్యాలు మెరుగుపడటంతో పాటు ప్రమాదాల నివారణకు దోహదపడుతుందని శ్రీకాంత్ పేర్కొన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంత ప్రజలకు ఈ రహదారి ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని, వ్యవసాయ ఉత్పత్తుల రవాణాతో పాటు విద్య, వైద్యం తదితర అవసరాలకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు.మండల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు మండల ప్రజల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు శ్రీకాంత్ అన్నారు. డబుల్ రోడ్డు పనులను త్వరితగతిన ప్రారంభించి పూర్తి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆళ్లపల్లి సర్పంచ్ వాసం సుస్మిత,రామానుజగూడెం సర్పంచ్ మోకాళ్ల చంద్రశేఖర్, ఆనంతోగు సర్పంచ్ కల్తీ వెంకటేశ్వర్లు, మార్కోడు ఉప సర్పంచ్ వగలబోయిన సతీష్, ఆళ్లపల్లి వార్డు సభ్యులు మంగయ్య, బుర్ర వెంకన్న, తులం ముత్తిలింగం, నులకతాటి శ్రీను, శ్రీనాథ్, వుల్లోజు భరత్, మండలోజు ప్రశాంత్, రెడ్డిమల్ల రాజు, ఇందుకుమార్, కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## వంగా సాంబశివ రెడ్డి కి నివాళులు అర్పించిన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ .

ఖమ్మం ఆగష్టు 23(ప్రజా కలం న్యూస్ )

ఖమ్మం నగరంలోని ఆదివారం నిర్మల్ హృదయ్ స్కూల్ అధినేత వంగా సాంబశివ రెడ్డి, ఇటీవల మరణించారు. వారి దశదిన ఖర్మ సందర్భంగా సంతాప సభకు హాజరై చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. వారితో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.సాంబశివ రెడ్డి గారు ఎంతో మంది విద్యార్థులను ఉన్నతమైన స్థానాల్లో ఎదిగేందుకు కృషి చేసారని విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దారని అన్నారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని దేవుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామస్తులు, తదితరులు పెద్ద ఎత్తున, పాల్గొన్నారు.





## పాలకులు పట్టించుకోలేదు.. ప్రజలే రంగంలోకి!

### డి.అమరవాయిలో శ్రమదానంతో రోడ్లు, డ్రైనేజీ పనులు

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 23, ప్రజా కలం: మల్దకల్ మండలం డి.అమరవాయి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడంలో ప్రజాప్రతినిధులు, అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలు పరిష్కారం కాకపోవడంతో గ్రామస్థులే శ్రమదానంతో పనులు చేపట్టారు. గ్రామంలోని వీధుల్లో పిచ్చిమొక్కలు పెరగడం, డ్రైనేజీ కాలువలు పూడిపోవడం, రహదారులు గుంతలమయంగా మారడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దీంతో తట్టలు, పారలు చేతబట్టి రహదారుల్లోని గుంతలను పూడ్చడంతో పాటు డ్రైనేజీ కాలువల్లో పూడికను తొలగించుకుంటున్నారు. డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక దోమలు, ఈగలు పెరిగి వర్షాకాలంలో వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ సమస్యల పరిష్కారానికి పంచాయతీ నిధులను వినియోగించాలని కోరారు.

ఓట్లు అడిగే సమయంలో హామీలు ఇచ్చే నాయకులు గెలిచిన తర్వాత గ్రామ సమస్యలను పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆరోపించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డి.అమరవాయి గ్రామంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## లక్ష్మీ సాయి మెడోస్ అధ్యక్షుడిగా రామకృష్ణారెడ్డి

### -భారీ మెజార్టీతో గెలుపు.. నరసింహ గౌడ్ ఆశీస్సులు..

పటాన్‌చెరు, ఆగస్టు 23 (ప్రజా కలం) ప్రతినిధి

బీరంగూడ డివిజన్ పరిధిలోని లక్ష్మీ సాయి మెడోస్ అసోసియేషన్ ఎన్నికల్లో రామకృష్ణారెడ్డి భారీ మెజార్టీతో నూతన అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు.విజయం అనంతరం అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ ఉపాధ్యక్షుడు నందారం నరసింహ గౌడ్‌ను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా నందారం నరసింహ గౌడ్ రామకృష్ణారెడ్డిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ సమగ్ర అభివృద్ధి,సమస్యల పరిష్కారానికి ముందుండాలని సూచించారు. తన విజయానికి నందారం నరసింహ గౌడ్ ఆశీస్సులు,కాలనీ వాసుల సహకారమే కారణమని రామకృష్ణారెడ్డి తెలిపారు. తనపై నమ్మకంతో గెలిపించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలుపుతూ,కాలనీ ప్రగతికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు..





## కొత్త రేషన్ కార్డులపై ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో పెట్టాలి

### భారతీయ జనతా పార్టీ పాలేరు అసెంబ్లీ ఇంచార్జ్ నున్నా రవికుమార్.

పాలేరు ఆగష్టు 23( ప్రజా కలం న్యూస్)

కూసుమంచి మండలం పరిధిలోని ఆదివారం కేశపురం గ్రామంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో పాలేరు నియోజకవర్గం ఇంచార్జ్ నున్నా రవికుమార్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ఆహార భద్రత కోసం ప్రధానమంత్రి గరీబ్ యోజన పథకం ద్వారా 2019 నుండి 2031 వరకు ఉచితంగా 5 కేజీలు ఇస్తున్నారు ఇంకా ఇస్తామని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ స్పష్టం చేశారు .

సొమ్ము కేంద్రానికి ఫోటోలు మివా 1 కేజీ బియ్యం ఇచ్చి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫోటోలు పెట్టడం సరికాదని తెలంగాణ రాష్ట్రం లో 13 సంవత్సరాల తర్వాత ఇచ్చిన రేషన్ కార్డులను సక్రమంగా ఇవ్వకుండా అనేక అక్రమాలకు పాల్పడి అధికార పార్టీ చెప్పిన వాళ్ళకి ఇచ్చి నిజమైన అర్హత ఉన్నటువంటి లబ్ధిదారులకు ఇంకా ఇవ్వలేదుఅని కేంద్రం నుంచి బియ్యం పంపిణీ జరుగుతుంటే కొత్త రేషన్ కార్డులపై వాళ్ల ఫోటోలు పెట్టుకోవడం డిజిటల్ రేషన్ కార్డుల పేరు మీద వాళ్ల అనుచరులకు రేషన్ కార్డు ప్రింటింగ్ కాంట్రాక్టు ఓపెన్ చెప్పి రాష్ట్ర ఖజానా నుండి వందల కోట్ల రూపాయలను దోచిపెట్టి ప్రజా సొమ్మును అక్రమంగా దోచిపెట్టి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని గత ప్రభుత్వం ధరణి పేరుతో దోపిడి చేస్తే ఈ ప్రభుత్వం భూభారతి పేరుతో సామాన్య మధ్యతరగతి వారిని ఇబ్బందులు గురిచేస్తూ 22a జీవో ద్వారా రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి భూదందాలకు పాల్పడుతున్నాడని అనేకమంది మధ్యతరగతి వారి ఇల్లు ఇళ్ల స్థలాలు మొత్తం నిషేధిత జాబితాలోకి వెళ్లిపోయాయని దీనికి కారణమైనటువంటి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని భారతీయ జనతా పార్టీ తరపున వారు డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు బెల్లం మురళి, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మీగడ గోపి, జిల్లా నాయకులు వార్డ్ మెంబర్ గుండా ఉపేందర్ రెడ్డి, కోటి హనుమంతరావు, బద్దం వెంకటరెడ్డి, మంద చంద్రశేఖర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## సూర్యగిరి ఎల్లమ్మ బోనాలకు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆహ్వానించిన తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్



మహేశ్వరం, ఆగస్టు 23,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో అత్యంత వైభవంగా జరగనున్న శ్రీశ్రీ సూర్యగిరి రేణుక ఎల్లమ్మ బోనాలు మరియు ఘటం మహోత్సవ కార్యక్రమానికి ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.వచ్చే నెల 01న రోజున అంబోజి శ్రీకాంత్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఈ బోనాల మహోత్సవానికి సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి గంగాపురం కిషన్ రెడ్డి ని ముఖ్య అతిథిగా ఆహ్వానించారు.ఈ మేరకు తుక్కుగూడ మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ ఢిల్లీలో,హైదరాబాద్ లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు.ఈ సందర్భంగా మాజీ చైర్మన్ మధుమోహన్ మాట్లాడుతూ ప్రతి ఏటా ఎంతో భక్తి శ్రద్ధలతో జరిగే సూర్యగిరి రేణుక ఎల్లమ్మ బోనాల జాతర తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీక అని, ఈ ఉత్సవానికి కేంద్ర మంత్రి రావడం ఎంతో సంతోషకరమని అన్నారు.

అమ్మవారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆహ్వానాన్ని స్వీకరించి, తప్పకుండా కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## గీతం విద్యార్థినికి డబుల్ జాతీయ అవార్డులు

### -మేఘనకు యువ సామాజిక కార్యకర్త అవార్డు.. ఎం.ఆర్. ఫౌండేషన్‌కు ఉత్తమ సంస్థ పురస్కారం..




పటాన్‌చేరు, ఆగస్టు 23 ప్రజా కలం ప్రతినిధి

సామాజిక సేవ, ప్రజా సంక్షేమ రంగాల్లో విశేష కృషి చేసిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిని మేఘనా రెడ్డి కొల్లికి న్యూఢిల్లీలో రెండు జాతీయ పురస్కారాలు లభించాయి. జాతీయ మానవతా సదస్సు, 2026లో మేఘనకు ఈ ఏడాది ఉత్తమ యువ సామాజిక కార్యకర్త, ఆమె సంస్థ ఎం.ఆర్. ఫ్యూచర్ ఫౌండేషన్కు ఈ ఏడాది ఉత్తమ స్వచ్ఛంద సంస్థ, సుస్థిర సామాజిక ప్రభావం పురస్కారాలు అందజేశారు. భారత ప్రభుత్వ బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని సౌత్ ఈస్టర్న్ కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో ఈ సదస్సు జరిగింది. గీతం నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌లో పట్టభద్రురాలైన మేఘనా, ఐఐఎం నుంచి నిర్వహణలో పట్టా పూర్తి చేశారు. ఎం.ఆర్. ఫ్యూచర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్యం, విద్య, పర్యావరణ పరిరక్షణ, సామాజిక న్యాయం, గ్రామీణ అభివృద్ధి రంగాల్లో సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. క్షయవ్యాధి బాధితులకు పోషకాహార సహాయం, గ్రామీణ ఆరోగ్య సేవలు, అక్షరాస్యత కార్యక్రమాలు నిర్వహిస్తోంది..



## నూతన గృహప్రవేశ వేడుకల్లో బాసు శ్యామల హనుమంతు నాయుడు

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 23, ప్రజా కలం: గద్వాల నియోజకవర్గం కేటీ దొడ్డి మండలం కొండాపురం గ్రామంలో గొన్నెల రవి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాసు శ్యామల హనుమంతు నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో పాల్గొని రవికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇంటి యజమాని బాసు శ్యామల హనుమంతు నాయుడిని శాలువాతో ఘనంగా సత్కరించారు. అదేవిధంగా అలంపూర్ చౌరస్తాలో ఉపాధ్యాయుడు ఆర్. గజరాజు నూతన గృహప్రవేశ కార్యక్రమానికి బాసు శ్యామల హనుమంతు నాయుడు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో వెంకటేష్ నాయుడు, జాంపల్లి భరత్ సింహారెడ్డి, ఉపసర్పంచ్ బాసు గోపాల్, రాముడు, నక్క రవి, బి. లక్ష్మారెడ్డి, కావలి గోపి, గాజుల కృష్ణారెడ్డి, సుభాష్ రంగారెడ్డి, గోవిందు, శేఖర్ గౌడ్, కురవ శివప్ప, గొనెల స్వామి, కురవ ఓబులేష్, ప్రహ్లాద్, రవి నాయక్, తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.



## నల్లకుంటలో భక్తిశ్రద్ధలతో భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ప్రతిష్ఠ

### పూజల్లో పాల్గొన్న బాసు శ్యామల హనుమంతు నాయుడు

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 23, ప్రజా కలం: గద్వాల పట్టణంలోని 21వ వార్డు నల్లకుంట కాలనీలో నూతనంగా నిర్మించిన శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠ, ధ్వజస్తంభ ప్రతిష్ఠ మహోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ, బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి బాసు శ్యామల హనుమంతు నాయుడు, మున్సిపల్ మాజీ చైర్మన్ బీఎస్. కేశవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా గణపతి, కుమారస్వామి, నందీశ్వర, వృషభ ధ్వజం, ఆలయ శిఖరం, ఆదిత్యాది నవగ్రహ సహిత పార్వతీ పరమేశ్వర విగ్రహాలతో పాటు ధ్వజస్తంభ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామివారి ఆశీస్సులు పొందారు. అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు బాసు శ్యామల హనుమంతు నాయుడు, బీఎస్. కేశవ్‌లను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 21వ వార్డులో నూతనంగా నిర్మించిన దేవాలయంలో విగ్రహాలు, ధ్వజస్తంభ ప్రతిష్ఠ జరగడం ఎంతో సంతోషకరమన్నారు. భ్రమరాంబిక మల్లికార్జున స్వామివారి ఆశీస్సులతో గద్వాల పట్టణ, నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పులిపాటి వెంకటేష్, టీఎన్ఆర్. జగదీష్, చంటన్న, గువ్వల గోపాల్, నరసింహులు, మోహన్ యాదవ్, చిత్తరి కిరణ్, పూడూరు రఘు నాయుడు, బి. లక్ష్మారెడ్డి, సుభాష్ రంగారెడ్డి, ప్రహ్లాద్, నాగేష్, గోవిందు, వీరేష్, తిమ్మప్ప, మల్లికార్జున్, మహేందర్, నరేష్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## బిజ్వారానికి చేరిన జమ్ములమ్మ, పరశురాముల విగ్రహాలు

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 23, ప్రజా కలం: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం బిజ్వారం గ్రామానికి జమ్ములమ్మ, పరశురాముల విగ్రహాలను గ్రామస్తులు ఆదివారం తీసుకువచ్చారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ నుంచి విగ్రహాలను కొనుగోలు చేసి ప్రత్యేకంగా బిజ్వారం గ్రామానికి తరలించారు. గ్రామంలో విగ్రహాలను ప్రతిష్ఠించేందుకు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ఏర్పాట్లు చేస్తున్నారు. గ్రామ ప్రజల ఐక్యతతో ఆధ్యాత్మిక కార్యక్రమాలను నిర్వహించడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వై. శ్రీనివాస్ రెడ్డి, డి. సత్య రెడ్డి, రాగిమాన్ తిమ్మారెడ్డి, ఎల్లప్ప, కొంకల గోకారన్న, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.





## రక్తదానం మరొకరికి ప్రాణదానం:ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) సిఎంసి నిజాంపేట్ సర్కిల్ పరిధి ప్రగతినగర్ లో ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ ఆధ్వర్యంలో మదీనాగూడ ఆదిత్య బ్లడ్ సెంటర్ సౌజన్యంతో నిర్వహించిన మెగా రక్తదాన, ఉచిత వైద్య శిబిరాన్ని బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రారంభించారు. ఈరక్తదాన శిబిరంలో 150 మంది పాల్గొని రక్తదానం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... రక్తదానం ఆపదలో ఉన్న మరొకరికీ ప్రాణధానమని అన్నారు. ఆరోగ్యంతో ఉన్న ప్రతీ ఒక్కరూ రక్తదానం చేయాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధన్ రాజ్ యాదవ్, పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, IVF ప్రగతి నగర్ సభ్యులు చిట్టుమల్ల అజయ్ కుమార్, T.సంతోష్ కుమార్, K. భార్గవ, Y. సతీష్ కుమార్, P. సనత్ కుమార్, ఖ. రాంబాబు, G.సప్తగిరి, దీ. భరత్ కుమార్, P. పవన్ కుమార్, S. మనీష్ కుమార్, T. నికేష్ కుమార్, N. హరికృష్ణ, చీ.పూర్ణ చందర్, బీఆర్ఎస్ మహిళా నాయకురాలు కృష్ణ మంజరి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నాగినేనిపల్లి గ్రామంలో ఘనంగా శ్రావణ మాసం బోనాల జాతర

బొమ్మలరామారం, ఆగస్టు 23 (ప్రజా కలం)

తెలంగాణలో ఆషాఢ,శ్రావణ మాసాల్లో వైభవంగా జరిగే బోనాల పండుగ వేడుకలు యాదాద్రి భువనగిరి జిల్లా, బొమ్మలరామారం మండలం, నాగినేనిపల్లి గ్రామంలో ఇప్పలపల్లి మల్లేష్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు శివసత్తుల పూనకాలు,పోతరాజుల విన్యాసాలు,డప్పు చప్పుళ్లతో ఊరేగింపులు జరిపారు భక్తిశ్రద్ధలతో గ్రామంలోని పలు ఆలయాల్లో అమ్మవారికి మహిళలు భక్తితో ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పిస్తూ మొక్కులు చెల్లించుకున్నారు మండలంలోని వివిధ గ్రామాల్లో రాబోయే రోజుల్లోనూ శ్రావణ బోనాల మహోత్సవాలకు ఘనంగా నిర్వహించుటకు వివిధ గ్రామాల్లోని సర్పంచ్ ల ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేసుకుంటున్నారు ఈ కార్యక్రమంలో నాగినేనిపల్లి గ్రామ పెద్దలు,యువకులు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు



## నల్లకుంటలో వైభవంగా శివాలయు ప్రతిష్ఠ

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపీ డీకే అరుణ

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 23, ప్రజా కలం:

గద్వాల పట్టణంలోని నల్లకుంటలో శ్రీ భ్రమరాంభిక మల్లికార్జున స్వామి ఆలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహబూబ్‌నగర్ ఎంపీ డీకే అరుణ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఎంపీ డీకే అరుణకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. ఆలయ పెద్దల కృషి, దాతల సహకారంతో ఆలయాన్ని అద్భుతంగా పునర్నిర్మించడం అభినందనీయమన్నారు. ఆలయ పునర్నిర్మాణం, విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా ప్రజలందరికీ, శివ భక్తులకు శుభాకాంక్షలు తెలిపారు. ఆలయ నిర్మాణానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. భ్రమరాంభిక మల్లికార్జున స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. మన సంస్కృతి, ధర్మాన్ని పాటిస్తూ ఆలయాల్లో పూజలు నిర్వహించడం మన సంప్రదాయమని పేర్కొన్నారు. ఆలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. పూజలకు ఉపయోగించే పూలు, పత్రి మొక్కలను ఆలయ పరిసరాల్లో నాటి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలని కోరారు. పరమశివుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి, ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక నాయకులు, శివ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## బి. ఆర్ . న్యూస్ ఛానల్ రిపోర్టర్ రవీందర్ పై దాడిని తీవ్రంగా ఖండిస్తూన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళితరత్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు.

ఖమ్మం ఆగష్టు 23(ప్రజా కలం న్యూస్ )

చిట్యాల మండల కేంద్రంలో ఆర్.బి న్యూస్ ఛానల్ లో రిపోర్టర్ పుల్ల రవీందర్ ఇంటి పై దాడి చేసి ఇంట్లో ఉన్న వస్తువులన్నీ దగ్నం చేసి కులం పేరుతో దూషించి దాడి చేసి కుటుంబ సభ్యులను భయ ప్రాంతాలకు గురి చేసిన వారిని చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కమిటీ తరఫున సంపూర్ణ మద్దతును తెలియజేసిన టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్, పుల్ల రవీందర్ మాదిగ కులానికి చెందిన వారు సుమారు రిపోర్టర్ గా 20 సంవత్సరాలుగా పనిచేస్తూ మండలంలో జరుగుతున్న సమస్యలను తెలుసుకుంటూ ఆర్ బి న్యూస్ ఛానల్ ద్వారా ప్రజల ముందుకు తీసుకొస్తున్నాడు ఇదే క్రమంలో చిట్యాల మండలంలో సిఆర్ పల్లి గ్రామంలో ఇద్దరు రైతుల మధ్య భూమి సమస్యను జరుగుతున్న క్రమంలో అబ్బెంగుల రాజయ్య అనే రైతు అన్యాయం జరిగిందని ఎవరికి చెప్పిన పట్టించుకుంటలేరని మండల కేంద్రంలో వారి కుటుంబ సభ్యులతో కలిసి కొద్ది రోజుల నుండి ధర్నా చేస్తూ నిరసన తెలియజేస్తున్నారు ఇట్టి సమస్యను వార్త కవరేజ్ కోసం వారు వారి సమస్యను ప్రజల ముందుకి తీసుకొస్తు ఎప్పటికప్పుడు వారి చానల్ ద్వారా చూపిస్తున్నారు మరో రైతు వేణు అనే వ్యక్తి కొంతమంది వ్యక్తులను తీసుకుని వెళ్లి రవీందర్ ఇంట్లో చొరబడి వారి భార్యపై దాడి చేసి ఇంట్లోను వస్తువులన్నీ పగులగొట్టి ఇష్టం వచ్చిన రీతిలో బూతులు తిడుతూ వారి కుటుంబాన్ని భయభ్రాంతులకు గురి చేసినారు రవీందర్ పై దాడి చేసిన మధువంశి



రావు, పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ తోపాటు అటెం టు మర్డర్ కేసు నమోదు చేసి ఇలాంటి సంఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని పోలీస్ యంత్రాంగం చర్యలు తీసుకొని వారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు . నిజాన్ని నిర్భయంగా రాస్తూ నిత్యం ప్రజలతో కలిసిమెలిసి ఉండి జర్నలిస్టుల దాడిని ప్రజలు బహుజన సామాజిక ప్రజాస్వామ్య వాదులు ముకుమ్మడిగా ఖండిస్తున్నాం .డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళితరత్న తెలంగాణ మాదిగ హక్కుల దండోరా టీఎంహెచ్డీ రాష్ట్ర అధ్యక్షులు.



## మారమునగాల-2కు షాదీఖానా, కమ్యూనిటీ హాల్ కోసం ఎమ్మెల్యేకు వినతి

### వినతిపై సానుకూలంగా స్పందించిన అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు

గద్వాల ప్రతినిధి ఆగస్టు 23, ప్రజా కలం: అలంపూర్ నియోజకవర్గం ఉండవెల్లి మండలం మారమునగాల-2 గ్రామానికి చెందిన ముస్లిం మైనారిటీ కమిటీ సభ్యులు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడిని కలిసి వినతిపత్రం అందజేశారు. గ్రామంలోని మసీదుకు సంబంధించిన స్థలంలో ముస్లిం మైనారిటీల కోసం షాదీఖానా, కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి మంజూరు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. దీనిపై ఎమ్మెల్యే విజయుడు సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయాన్ని అధికారుల దృష్టికి, సంబంధిత మంత్రి దృష్టికి తీసుకెళ్లి సాధ్యమైన మేరకు సహకరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మైనారిటీ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## గాంధీభవన్‌లో కాంగ్రెస్ పీఏసీ సమావేశం

### గద్వాల జిల్లా పార్టీ బలోపేతంపై కీలక చర్చలు

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 23, ప్రజాకలం: హైదరాబాద్ గాంధీభవన్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం, పార్టీ సంస్థాగత వ్యవహారాలు, రాబోయే రాజకీయ కార్యక్రమాలు, ప్రజా సమస్యలపై కీలకంగా చర్చించారు.

జోగులాంబ గద్వాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యక్రమాలను ప్రతి గ్రామం, మండలం, నియోజకవర్గ స్థాయికి తీసుకెళ్లేలా కార్యాచరణ రూపొందించడంపై చర్చించారు.

ఈ సమావేశంలో నాగర్‌కర్నూల్ ఎంపీ మల్లు రవి, ఏఐసీసీ కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్, టీజీఎస్‌జీడీసీఎఫ్ఎల్ చైర్మన్ సరిత తిరుపతయ్య, జోగులాంబ గద్వాల జిల్లా డీసీసీ అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, జిల్లా కోఆర్డినేటర్ ఎంసీ నల్లారెడ్డి, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ రాజేంద్ర, జిల్లా మహిళా కాంగ్రెస్ నాయకురాలు నాగ శిరోమణి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు తిరుమలేష్, చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు. ఐక్యత, క్రమశిక్షణ, ప్రజాసేవే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని నాయకులు పేర్కొన్నారు.



## ఆలూరులో పేదింటి కల సాకారం

### ఇందిరమ్మ ఇంటిని ప్రారంభించిన ఎమ్మెల్యే బండ్ల:

గద్వాల ప్రతినిధి, ఆగస్టు 23, ప్రజా కలం: గద్వాల నియోజకవర్గం గట్టు మండలం ఆలూరు గ్రామంలో నిర్మాణం పూర్తయిన ఇందిరమ్మ ఇంటిని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. లబ్ధిదారు రమేష్ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ఇంటిని ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారుడికి కానుక అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేద ప్రజల ఎన్నో ఏళ్ల సొంతింటి కలను ప్రజాపాలనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం నెరవేరుస్తోందన్నారు. ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తిచేసుకుని గృహప్రవేశం చేయడం సంతోషంగా ఉందన్నారు. లబ్ధిదారుడికి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు. గద్వాల నియోజకవర్గంలో తొలి విడతగా 3,500 ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని, 2,000కుపైగా ఇళ్ల నిర్మాణ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసుకుని గృహప్రవేశాలు చేసుకోవాలని సూచించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు అందేలా కృషి చేస్తామని, ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకానికి సహకరిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి గద్వాల నియోజకవర్గ ప్రజల తరఫున ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ విజయ్, నాయకులు మేస్త్రి తిమ్మప్ప, నర్సింహులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ మోర్చ జిల్లా ఉపాధ్యక్షులు బెల్లం మురళి తో రైతన్నల సమస్యలు పరిష్కారం

### బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి.

పాలేరు ఆగష్టు 23(ప్రజా కలం న్యూస్ )

పాలేరు ఆదివారం ఇటీవల భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు గా ఎన్నిక అయిన బెల్లం మురళి భారతీయ జనతా



పార్టీ పాలేరు నియోజకవర్గం కంటెస్టెడ్ అభ్యర్థి నున్న రవికుమార్ తో కలిసి ఘనంగా సన్మానం చేయడం జరిగినది. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ కిసాన్ మోర్చ ఉపాధ్యక్షులు గా బెల్లం మురళి ఎన్నిక కావడం వలన వారు రైతు పక్షపాతి కావడంతో జిల్లాలో రైతుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం బాధ్యతాయుతంగా పని చేస్తారు. ముఖ్యంగా మండలంలో రైతులకు యే అవసరం ఉన్నా, నేను ఉన్నాను అని ముందుకు వచ్చే వ్యక్తి కావడం సంతోషంగా ఉంది అని తెలియ చేస్తున్నాము. సన్మాన కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు హనుమంతు రావు, జిల్లా కిసాన్ మోర్చ కార్యదర్శి మీగడ గోపి, మంద చంద్రశేఖర్ గౌడ్, బద్దం వెంకటరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## నా కలం ప్రశ్నిస్తుంది.

### రచయిత: అశోక్ ఉబ్బేపల్లి

ఎక్కడైతే నా బతుకు బద్నాం అవుతుందో.
ఎక్కడైతే బడుగు బతుకులపై అన్యాయం జరుగుతుందో.
ఎక్కడైతే అంటరానితనం మళ్లీ తలెత్తుతుందో.
ఎక్కడైతే కులం పేరుతో మనిషిని మనిషి అవమానిస్తాడో.
ఎక్కడైతే మతం పేరుతో మనిషిని వెనక్కి నెట్టుతారో.
అక్కడ నా కలం మౌనంగా ఉండదు---ప్రశ్నగా మారుతుంది.
ఎక్కడైతే నా ప్రజల గౌరవం నేలరాలుతుందో.
అక్కడ నా అక్షరం అగ్నికణమై రగులుతుంది.
ఎక్కడైతే రాజ్యాధికారంలో మా స్వరం వినిపించదో.
అక్కడ నా కవిత హక్కుల కోసం గొంతెత్తుతుంది.
ఎక్కడైతే కన్నీటి చుక్క నేలపై జారుతుందో.
అక్కడ నా కలం ఆ కన్నీటికి అర్థం రాస్తుంది.
నా ప్రజల ఆకలి కనిపిస్తే నా అక్షరాలు ఆవేదనవుతాయి.
అవమానం ఎదురైతే నా పదాలు ఆత్మగౌరవమవుతాయి.
అణచివేత ఎదురైతే నా కవిత ప్రశ్నగా నిలుస్తుంది...
అన్యాయం ఎదురైతే నా కలం న్యాయదీపమవుతుంది...
విప్లవం అంటే విధ్వంసం కాదు వివక్షను మార్చే చైతన్యం...
తిరుగుబాటు అంటే ద్వేషం కాదు ...
హక్కుల కోసం నిలిచే నా ధైర్యం...
నా వారసత్వం నా రక్తంలోనే కాదు ,నా అక్షరాల్లోనూ నడుస్తుంది.
సమానత్వం లేనంత కాలం నా కలం ప్రశ్నిస్తుంది !

## శ్రీ వెంకటేశ్వర యూత్ నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక

### నూతన అధ్యక్షుడిగా గోసుల నవీన్ కుమార్

మహేశ్వరం, ఆగస్టు 23,(ప్రజా కలం)

నూతన అధ్యక్షుడిగా గోసుల నవీన్ కుమార్ ఉపాధ్యక్షుడిగా గుడే సురేష్ చిన్న ఎన్నికయ్యారు. కమిటీ క్యాషియర్ మేనేజ్మెంట్ సభ్యులుగా 12 మందిని నియమించారు. కమిటీ సభ్యులుగా కందికంటి నవీన్ కుమార్,గోసుల ప్రశాంత్,గోసుల శ్రీనివాస్,గుడే మల్లేష్, ఏరిగపల్లి మహేష్, లింగాల మురళి,కందికంటి శ్రీకాంత్, తుళ్ళ వెంకటరమణ కాడుదండు శ్రీకాంత్, కాడుదండు ప్రవీణ్, బైకని లింగం, కాలువ సురేష్ ఎన్నికైయ్యారు. అనంతరం నూతన అధ్యక్షుడు నవీన్ కుమార్ మాట్లాడుతూ గ్రామంలో ఆధ్యాత్మిక కార్యక్రమాల అభివృద్ధికి, ఆలయ పరిరక్షణకు, యువతను సేవా కార్యక్రమాల వైపు నడిపించడానికి తమ కమిటీ కృషి చేస్తుందని తెలిపారు. అందరి సహకారంతో యూత్ ను మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు పాల్గొని నూతన కమిటీకి శుభాకాంక్షలు తెలిపారు.



# మాల జాతి పరిరక్షణ ఏకం కావాలి

## -ఎం సి ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ గోపీనాథ్



నిజామాబాద్, ఆగస్టు 23: (ప్రజా కలం ప్రతినిధి)

మాల జాతి పరిరక్షణకు మాలలందరూ ఏకం కావాలని మాల కోఆర్డినేషన్ ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ ఎం ఎఫ్ గోపీనాథ్ పిలుపునిచ్చారు. మాలల రోస్టర్ పాయింట్ సవరించాలని డిమాండ్ చేస్తూ ఆదివారం మాల కోఆర్డినేషన్ ఫోరమ్ జిల్లా కన్వీనర్ డి లింగన్న అధ్యక్షతన ఆర్మూర్ ఎంఎస్ ఫంక్షన్ హాల్ లో జిల్లా సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా హాజరై గోపీనాథ్ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ తీర్పు భిన్నంగా వర్గీకరణ చేశారని తెలిపారు. ఆశాస్త్రియమైన వర్గీకరణ వల్ల మాలలకు విద్య ఉద్యోగ నియామకాలలో రోస్టర్ పాయింట్ ను 22 కేటాయించడంతో భవిష్యత్తులో మాల విద్యార్థి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇక రావని పేర్కొన్నారు. రోస్టర్ పాయింట్ సవరించే వరకు మాలలు ఐక్యంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహాత్మ జ్యోతిరావు పూలే మహనీయుల స్ఫూర్తితో ఉద్యమించాలని కోరారు. మాల కోఆర్డినేషన్ రాష్ట్ర నాయకులు పి శంకర్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా నింద ఆరోపణలు దోపిడిదారులని మాలలపై ముద్ర వేసిన మౌనంగా ఉండటం వల్లే చారిత్రాత్మక అన్యాయం జరిగిందని చెప్పారు. వర్గీకరణలో మాలలకు సామాజిక న్యాయం దక్కడం లేదన్నారు. నిద్ర మత్తు నుండి మాలలు మేల్కొని తమ పిల్లలకు భవిష్యత్తు కోసం త్యాగాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మాల కోఆర్డినేషన్ ఫోరం రాష్ట్ర నాయకులు శకుంతల మాట్లాడుతూ మాలల న్యాయమైన పోరాటంలో మహిళలను భాగస్వాములు చేయాలని కోరారు. సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధంగా వర్గీకరణ జరిగిందని తెలిపారు. మాల కోఆర్డినేషన్ ఫోరం రాష్ట్ర నాయకులు తిరుపతయ్య మాట్లాడుతూ భారత రాజ్యాంగం, సుప్రీంకోర్టు తీర్పుకు విరుద్ధంగా వర్గీకరణ చేసి మాలలను నాశనం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మాల కోఆర్డినేషన్ ఫోరమ్ జిల్లా కన్వీనర్ డి. లింగన్న, జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు రాజన్న, వివిధ సంఘాల నాయకులు ప్రతినిధులు రవీందర్, సామ్రాట్, జయరాజ్ తదితరులు పాల్గొన్నారు. సమావేశం ప్రారంభంకు ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం భారత రాజ్యాంగ పీఠిక ప్రతిజ్ఞ చేశారు. శనివారం మరణించిన ఎం సి ఎఫ్ రాష్ట్ర నాయకులు రిటైర్డ్ బిసి వెల్ఫేర్ అధికారి బాలచందర్ మరణానికి సూచికగా మౌనం పాటించి సంతాపాన్ని వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు భోజనానికి షెడ్లు నిర్మించాలి

**- బోడుప్పల్లో 392వ వారం**

**డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు జ్ఞానమాల**

**- విద్యార్థులకు ప్రతిరోజు అల్పాహారం, మధ్యాహ్న భోజనం పెట్టడం అభినందనీయం**

**- రాష్ట్ర ప్రభుత్వానికి నత్తి మైసయ్య విజ్ఞప్తి**

మేడిపల్లి ఆగస్టు 23(ప్రజాకలం న్యూస్)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 392వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ విద్య, వైద్యం, కార్పొరేట్



సంస్థల గుప్పెట్లో బందీ అయినంత కాలం పేద,బడుగు బలహీన వర్గాల పిల్లలు ఉన్నత విద్యకు దూరమవుతారని, కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రభుత్వ విద్యా విధానాన్ని మెరుగుపరుస్తూ, మెరుగైన మౌలిక వసతులు కల్పించాలని అప్పుడే అన్ని వర్గాల ప్రజలకు విద్య అందుతుందని నత్తి మైసయ్య అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం దూరదృష్టతో ఆలోచించి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూలు డ్రెస్సులు, పుస్తకాలు,బూట్లు ఉచితంగా అందిస్తూ ఉత్తమ పోషక విలువలు ఉన్న అల్పాహారం మధ్యాహ్న భోజన పథకాలను ప్రవేశ పెట్టడం అభినందనీయమని కొనియాడుతూ, కొన్ని పాఠశాలలో సరిపడ మౌలిక వసతులు లేవని, ఉదయం అల్పాహారం మధ్యాహ్న భోజన సమయంలో పిల్లలు పాఠశాల ఆవరణలోని చెట్ల కింద,మట్టిలో కూర్చుంటున్నారని దీనికోసం ప్రభుత్వం చొరవ తీసుకొని మధ్యాహ్న భోజనానికి పాఠశాల ఆవరణలో షెడ్లు నిర్మించాలని ప్రభుత్వానికి నత్తి మైసయ్య విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ట్రాఫిక్ సిఐ బి.శ్రీనివాస్,భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య , గరుగుల యాకయ్య, మైసగళ్ల బాలయ్య, వి.రామకృష్ణ,చిల్ల అంజయ్య,రిపోర్టర్ కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) 130 డివిజన్ సూరారం మాజీ కార్పొరేటర్ గుడిమెట్ల సురేష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజుని శంభీపూర్ లోని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కేక్ కట్ చేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిరంతరం ప్రజా జీవితంలో సురేష్ రెడ్డి ప్రజలకు చేస్తున్న సేవలను ఆయన కొనియాడారు. ఈకార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు శ్రీనివాస్ రెడ్డి, మురళియాదవ్, సీనియర్ నాయకులు పోలీస్ గోవింద్ రెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## గాజులరామారం డివిజన్లో రూ.99.50 లక్షలతో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్



ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) గాజులరామారం డివిజన్ పరిధిలో ఆదివారం సీసీ రోడ్ల నిర్మాణ పనులకు కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ శంకుస్థాపన చేశారు. బాలాజీ లేఔట్లో రూ.14 లక్షలు, వొక్షిత్ ఎంక్లేవ్లో రూ.40.50 లక్షలు, వీనస్ ఎంక్లేవ్లో రూ.45 లక్షల చొప్పున మొత్తం రూ.99.50 లక్షల నిధులతో మంజూరైన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గాజులరామారం డివిజన్లో ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులను చేపడుతున్నామని తెలిపారు. ముఖ్యంగా కాలనీల్లో రహదారుల సమస్యలను పరిష్కరించేందుకు సీసీ రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంలో సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, జిల్లా ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని తాను మంజూరు చేయించిన రోడ్ల పనులపై స్థానికంగా రాజకీయ ప్రచారం జరుగుతోందని విమర్శించారు. తాను మంజూరు చేయించిన రోడ్లను ప్రస్తుత ఎమ్మెల్యే మంజూరు చేసినట్లుగా రోడ్ల వెంట తిరుగుతూ శంకుస్థాపనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి పనులకు నిధులు లేవంటూ విమర్శలు చేస్తూనే, మరోవైపు ప్రభుత్వం మంజూరు చేసిన నిధులతో చేపడుతున్న రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించడం ప్రజలను అయోమయానికి గురిచేసే విధంగా ఉందని వ్యాఖ్యానించారు. అభివృద్ధి పనుల విషయంలో రాజకీయాలకు అతీతంగా ప్రజల ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గాజులరామారం డివిజన్లో రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతుల అభివృద్ధికి మరిన్ని నిధులు తీసుకువచ్చేందుకు కృషి చేస్తామని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంతో పాటు కాలనీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు, యాము సాగర్, లక్ష్మీ నారాయణరెడ్డి, కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు ప్రతినిధులు, అంజన్న, గోపాల్ రెడ్డి, వల్లెపు వేణుకుమార్, సురపరాజు, వెంకట్రావు, వెంకట్ రెడ్డి, శివ, సురేష్ కుమార్, జగదీష్, నాగరాజు, కిరణ్, ఋషి కుమార్, శ్రీకాకుళం రవి, వెంకటేశ్వరరావు, అమ్రేష్, శశిధర్, దీపక్, సత్యనారాయణ, రామనాథరెడ్డి, రాఘవేంద్ర, రంగారెడ్డి, గోపి, ప్రతాపరెడ్డి, వివేక్, ఆనందరావు, మహేందర్, శ్రీపాల్ రెడ్డి స్థానికులు తదితరులు పాల్గొని సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శుభాకాంక్షలు తెలిపారు.



### ఆలయ భూములను పరిరక్షించేంతవరకు

# పోరాటం కొనసాగిస్తాం

### ఆలయ భూముల పరిరక్షణ కమిటీ పిలుపు




ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి) జగద్గిరిగుట్టలో నెలకొన్న శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన 14ఎకరాల 10 గుంటల భూమిని కాపాడాలని కోరుతూ ఆదివారం అఖిలపక్షల ఆధ్వర్యంలో జగద్గిరిగుట్ట చివరి బస్టాండ్ లో రిలే నిరాహార దీక్షను ప్రారంభించారు. ఈ రిలే నిరాహార దీక్షలను సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఏసురత్నం ప్రారంభించగా దీక్షలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, జనసేన అధికార ప్రతినిధి సతీష్, బిజెపి నాయకులు మాధవులు, టీజేఎస్ నాయకులు ఎర్రవీరన్న, కార్మిక నాయకులు దుర్గయ్యలు కూర్చోన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను సర్వే చేసి హద్దులు నిర్ణయించి దేవాదాయ శాఖ ఆధీనంలోకి తీసుకునే వరకు ఈ పోరాటం కొనసాగుతుందన్నారు. అందులో భాగంగానే నేడు నిరాహార దీక్షలో కూర్చున్నామని ఒకవేళ అధికారులు ఇంకా నిర్లక్ష్యం వహిస్తే అధికారులకు వ్యతిరేకంగా పోరాడాల్సి వస్తుందని హెచ్చరించారు. హైకోర్టు ఉత్తర్వుల ప్రకారం 12 వారాల్లోనే సర్వే నిర్వహించాల్సిందిగా ఉన్నప్పటికీ గత నెల రోజుల నుండి ఎమ్మార్వోకి, కలెక్టర్ కి వినతి పత్రాలు ఇస్తున్న వారు పట్టించుకోకపోవడం హైకోర్టు ఆదేశాలను లెక్కచేయకపోవడమే వచ్చే వారం రోజుల్లో సర్వే నిర్వహించకపోతే హైకోర్టులో వారు దోషులుగా నిలబడాల్సి వస్తుందన్నారు. ఈపోరాటంలో కలిసి వచ్చే వారందరినీ కలుపుకొని ప్రజలను చైతన్యవంతం చేసి భూములను కాపాడుకునే వరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈకార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, రాములు, కోశాధికారి సదానంద, ప్రజానాట్య మండల అధ్యక్షులు బాబు యువజన కార్యదర్శి వెంకటేష్, ఎంసిపిఐ నాయకులు రవీందర్ గౌడ్, జనసేన నాయకురాలు అనుపమ మహేష్, ఆకుల సతీష్, జయశంకర్ గౌడ్, పులిబలరామ్, సిపిఐ నాయకులు వెంకటేష్, సోమయ్య, ఇమామ్ జంబు చంద్రయ్య, శ్రావణ్, ఉపేందర్ లతోపాటు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## విహారికా రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికలు ఏకగ్రీవం...

### - కాలనీ అభివృద్ధి మౌలిక వసతులు ప్రధాన లక్ష్యం...

### నూతన అధ్యక్ష కార్యదర్శులు ఏ.వి.రమణారెడ్డి, ప్రధానకార్యదర్శి కె. మనోజ్ ప్రదీప్,

మేడిపల్లి ఆగస్టు 23(ప్రజాకలం న్యూస్)

మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని మేడిపల్లి 9వ డివిజన్ విహారిక కాలనీ విహారికా రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం జరిగాయి. ఈ ఎన్నికల కార్యక్రమం మేడిపల్లి మాజీ



ఉప సర్పంచ్ భండారి రవీందర్ అధ్యక్షతన నిర్వహించబడింది. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గం అధ్యక్షులుగా ఏ.వి.రమణారెడ్డి, జనరల్ సెక్రటరీ కె. మనోజ్ ప్రదీప్, కోశాధికారి గుండా యాదగిరిగౌడ్, వైస్ ప్రెసిడెంట్ సతీష్,జాయింట్ సెక్రటరీ సురేందర్ రెడ్డి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో విహారికా కాలనీ మాజీ అధ్యక్షులు సుధాకర్,మాజీ జనరల్ సెక్రటరీ పుట్ట యాదగిరిరెడ్డి, ఆర్.వెంకట్ రెడ్డి, మదన్ మోహన్ రెడ్డి,నరేష్, పరమేష్,నరసింహ స్వామి తదితరులు పాల్గొన్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గానికి కాలనీ వాసులు శుభాకాంక్షలు తెలిపారు. కాలనీ అభివృద్ధి, సంక్షేమం,మౌలిక వసతుల మెరుగుదలతో పాటు కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికి నూతన కార్యవర్గం సమష్టిగా కృషి చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బోనాల ప్రత్యేకం:కొలన్

ప్రజాకలం/ కుత్బుల్లాపూర్ (ప్రతినిధి)

తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బోనాల పండుగ సందర్భంగా నియోజకవర్గంలోని బాచుపల్లి డబుల్ బెడ్ రూమ్ పరిధి రాజీవ్ గాంధీనగర్ ప్రాంతాల్లోని శ్రీశ్రీశ్రీ ఎల్లమ్మ మరియు శ్రీ శ్రీ శ్రీ నల్ల పోచమ్మ తల్లి ఆలయాల్లో నిర్వహించిన బోనాల ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... అమ్మవారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో, ఆనందంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. నియోజకవర్గంలో శాంతి, అభివృద్ధి, సౌభ్రాతృత్వం మరింతగా వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు. బోనాల పండుగ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి, ఘనమైన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందన్నారు. తరతరాలుగా కొనసాగుతున్న ఈ పవిత్ర పండుగను ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా నాయకులు, యువజన నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



# గంమత్తు లో గమ్యం మరిచిన యువత

## యువత ఆలోచించి అడుగు వేస్తే బంగారు భవిష్యత్తు

నిజామాబాద్, ఆగస్టు 23: (ప్రజా కలం ప్రతినిధి)

నేటి ఆధునిక సమాజంలో వాస్తవానికి ఆన్ లైన్ ప్రపంచం ఒక స్వర్గంలా కనిపిస్తుంది. కానీ వాస్తవ జీవితానికి ఆన్ లైన్ ప్రపంచానికి మధ్య ప్రతి ఒక్కరిలో ప్రతి నిత్యం ఒక ఘర్షణ జరుగుతుంది. వీటి మధ్య ఉన్న తేడాని గ్రహించకపోతే చుట్టూ ఉన్న చెడు స్నేహితులు, సినిమాలు, చరవాణి తదితర వాటి వల్ల చెడు సాంగత్యల(ధూమపానం, మద్యపానం, గంజాయి) తదితర వాటి వల్ల కొద్దిసేపటి విలాసవంతమైన జీవితాల కోసం బంగారం లాంటి భవిష్యత్తును యువకులు నాశనం చేసుకుంటున్నారని తెలుపడంలో సందేహం లేదు. ప్రపంచంలో ఉన్న వారు, లేనివారు జీవిస్తున్నారు. డబ్బున్న వాళ్ళ జీవితాన్ని చూసి ఆర్థికంగా లేనివాడు సమానత్వంలో ఒకరితో ఒకరు పోల్చు కోవడంలో ఒక అసమానత్వం ఏర్పడుతుంది. దీంతో ఆర్థికంగా లేని మనిషికి ఒక అసంతృప్తి ఏర్పడుతుంది. అసంతృప్తి వల్ల తాను కూడా విలాసవంతమైన జీవితాన్ని కోరుకుంటాడు. కానీ విలాసవంతమైన జీవితం కావాలంటే డబ్బుతోనే సాధ్యమని గ్రహించి సులువైన మార్గాలలో డబ్బు సంపాదించాలన్న ఆశల వలయంలో చిక్కి దొంగతనాలు, దోపిడీలకు చివరికి ప్రాణాలు తీసే వరకు తెగిస్తున్నారు. దీనికి ఉదాహరణ నల్గొండలో జరిగిన రూపా రెడ్డి సంఘటన. సభ్య సమాజంలో తమ పిల్లలు ర్యాంకులు సాధించాలని మొదటి స్థానంలో నిలవాలని జీవితంలో ఉన్నత స్థానంలో నిలిచి తల్లిదండ్రులను సంతోష పరచాలని ఎన్నో ఆశ వలయంలో ఉన్న తల్లిదండ్రుల కలలు కటకటాల పాలు కావడంతో కన్నీరు మున్నీరు అవుతున్నారు. రూప రెడ్డి గారి కుటుంబానికి జరిగిన నష్టం పూడ్చలేనిది. చట్టం తన పని తాను చేసుకుంటూ పోతుంది. నిందితులకు శిక్ష పడుతుంది. కానీ సభ్య సమాజం లో మనం గ్రహించవలసిన విషయం ఒకటి. నేరం కత్తి చేతిలోకి వచ్చినప్పుడు ప్రారంభం కాదు. ఒక చిన్న దొంగతనంతో మొదలవుతుంది. ఒక అబద్ధంతో మొదలవు తుంది. ఒక వ్యసనంతో మొదలవుతుంది. ఒక వికృతమైన ప్రతీకార ఆలోచనతో మొదలవుతుంది. పిల్లలను కేవలం సక్సెస్ఫుల్ పర్సన్ గా తయారు చేయడం మన బాధ్యత కాదు. కానీ వారిని బాధ్యతాయుతమైన మంచి మనుషులుగా తీర్చిదిద్దడం మన అందరి ప్రాథమిక కర్తవ్యం. పిల్లలకు చదువు ఇవ్వడం భవిష్యత్తును ఇవ్వడం సరే వాటికంటే ముందు ఇతరుల పట్ల సానుభూతి నేర్పించండి. పిల్లలకు స్వీయ నియంత్రణ అలవాటు చేయాలి. నైతిక విలువ నేర్పించండి. తప్పు చేసినప్పుడు బాధ్యత తీసుకునేలా పద్ధతిని చెప్పండి. పిల్లల ప్రవర్తనను మాత్రమే చూడండి. ఆ ప్రవర్తన వెనుక రూపుదిద్దుకున్న వారి ఆలోచన విధానాన్ని గమనించి జాగ్రత్తలు తీసుకోవాలి. అప్పుడు జీవితాలను తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులు సఫలీకృతమవుతారు.

**తల్లిదండ్రుల బాధ్యత**

మన ఇంట్లో పెరుగుతున్న పిల్లలు ఎలాంటివారు ఏం చేస్తున్నారు. అనేది తల్లిదండ్రులు గమనిస్తే ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉంటాయి. తల్లిదండ్రులు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధతో ప్రతిదీ గమనించాలి. ఈ చిన్న పొరపాటు



జరిగిన మొదట్లోనే దానివల్ల కలిగే దుష్ఫలితాల వల్ల గురించి వివరించి మళ్లీ తప్పులు చేయకుండా వారి జీవితాల్లో క్రమ పద్ధతిని, క్రమశిక్షణను నేర్పించాలి.

**విద్యార్థి వికాసం కోసం పాఠాలు**

ప్రతి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు పాఠశాల స్థాయి నుంచి విద్యార్థి సమాగ్రాభివృద్ధి, వికాసం కోసం ప్రత్యేక తరగతులు నిర్వహించి పాఠాలు నేర్పించడం వంటి కార్యక్రమాలు నిర్వహించాలి. తల్లిదండ్రులు గాని ఉపాధ్యాయులు గాని పిల్లలతో స్నేహభావం పెంపొందిస్తూ ప్రవర్తనలో ప్రతి విషయాన్ని పరిశీలించి మంచి సత్ప్రవర్తన మార్గంలో నడిపించే విధంగా కృషి చేయాలి.

# జూలూరు సింగిల్ విండో నూతన చైర్మన్ కళ్లెం రాఘవరెడ్డి నియామకం



భుదాన్ పోచంపల్లి ఆగష్టు 23 (ప్రజా కలం

జూలూరు సింగిల్ విండో చైర్మన్ గా కళ్లెం రాఘవరెడ్డి నియమితులైనారు. ఈ సందర్భంగా మాట్లాడుతూజూలూరు పరిధిలో ఉన్న ప్రతి ఒక్కరైతుకు రాష్ట్ర ప్రభుత్వం వర్తించే పథకాలు అందజేస్తామని. రైతులకు అండగా కాంగ్రెస్ పార్టీ వేన్నంటే ఉంటుందని కొనియాడారు. నూతన వైస్ చైర్మన్ మేకల రమేష్ గౌడ్, డైరెక్టర్లు కొత్తపల్లి శ్రీశైలం, బొచ్చు యాదమ్మ, సందేని కిషన్, వట్టిపల్లి జంగయ్య, ఫకీరు మల్లారెడ్డి, అందేలా విజయ, జడల అంజయ్య, పళ్ళ విష్ణువర్ధన్ రెడ్డి, బొబ్బల సుభాష్ రెడ్డి, దుర్గం శ్రీశైలం, రమావత్ కిషన్, నూతన డైరెక్టర్లుగా నియమితులైనారు.



# 25 నుంచి 'వైరా'లో టీడబ్ల్యూజేఎఫ్ పాదయాత్ర

**- జర్నలిస్టుల ఇండ్ల స్థలాల యాత్రకు విశేష స్పందన -పాలేరు నియోజకవర్గ ప్రజానీకానికి కృతజ్ఞతలు**

**- 27, 29 తేదీల్లో సత్తుపల్లి, మధిరలో పాదయాత్ర**

**- షెడ్యూల్ విడుదల చేసిన టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా కమిటీ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఖదీర్, శ్రీనివాసరెడ్డి.**

ఖమ్మం, ఆగష్టు 23(ప్రజా కలం న్యూస్ )

తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ - హెచ్ 2843 ఆధ్వర్యంలో జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం చేపట్టిన పాదయాత్ర కు పాలేరు నియోజకవర్గ వ్యాప్తంగా బ్రహ్మరథం పట్టినందుకు టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సయ్యద్ ఖదీర్, కొత్తపల్లి శ్రీనివాసరెడ్డి అక్కడి జర్నలిస్టులు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, వివిధ వర్గాల ప్రజానీకానికి కృతజ్ఞత లు తెలిపారు. నియోజకవర్గంలోని మండల కేంద్రాల్లో నిర్వహిస్తున్న పాదయాత్రలో భాగంగా ఈనెల 25న వైరా, 27న సత్తుపల్లి, 29న మధిర నియోజకవర్గాల్లో పాదయాత్ర చేపట్టనున్నట్లు వెల్లడించారు. ఖమ్మంలోని ఇందిరానగర్ లో ఆదివారం నిర్వహించిన జిల్లా కమిటీ, పాదయాత్ర సభ్యుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ పాదయాత్ర అటు ప్రభుత్వాలకు కానీ, ఇటు ఏ రాజకీయ పార్టీలకు కానీ వ్యతిరేకం కాదని పునరుద్ఘాటించారు. ఇది కేవలం ప్రభుత్వాలు జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ఇచ్చిన హామీలను గుర్తు చేయడానికి మాత్రమేనని స్పష్టం చేశారు. పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు లో అమర జర్నలిస్ట్ షోయబుల్లాఖాన్ విగ్రహం వద్ద నుంచి ప్రారంభమైన పాదయాత్రకు నియోజకవర్గ వ్యాప్తంగా బ్రహ్మరథం పట్టారని తెలిపారు. ఆ స్ఫూర్తితో మిగతా నియోజకవర్గాల్లోనూ పాదయాత్రను విజయవంతం చేయాల్సిందిగా జర్నలిస్టులకు పిలుపునిచ్చారు. యూనియన్లకు అతీతంగా జర్నలిస్టులు తరలివచ్చి పాదయాత్రకు మద్దతు ఇవ్వాల్సిందిగా కోరారు. అలాగే ఆయా పార్టీలు, ప్రజా సంఘాలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి పాదయాత్రకు సంఘీభావం తెలపాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.

**వైరా, సత్తుపల్లి,**

**మధిర నియోజకవర్గాల షెడ్యూల్...**

ఇప్పటికే పాలేరు నియోజకవర్గంలో యాత్ర ముగిసిన నేపథ్యంలో తదుపరి కొనసాగే వైరా, సత్తుపల్లి, మధిర నియోజకవర్గాల పాదయాత్ర షెడ్యూల్ ను జిల్లా కమిటీ విడుదల చేసింది.

25వ తేదీ వైరా నియోకార్గంలోని కారేపల్లి మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు పాదయాత్ర ప్రారంభమవుతుందన్నారు. అక్కడి నుంచి నేరుగా కామేపల్లి, ఏన్కూరు, వైరా మండల కేంద్రాల మీదుగా కొనసాగి కొనిజర్లలో ఆరోజు పాదయాత్ర ముగుస్తుందన్నారు.

27న సత్తుపల్లి నియోజకవర్గంలోని తల్లాడలో పాదయాత్ర ప్రారంభమవుతుందని వెల్లడించారు. ఆరోజు ఉదయం 9 గంటలకు తల్లాడ మండల కేంద్రంలో ప్రారంభమయ్యే పాదయాత్ర కల్లూరు, పెనుబల్లి, సత్తుపల్లి మీదుగా వేంసూరు మండల కేంద్రంలో ముగుస్తుందన్నారు. 29న మధిర నియోజకవర్గంలోని ఎర్రుపాలెం మండల కేంద్రంలో ఉదయం 9 గంటలకు యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. అక్కడి నుంచి నేరుగా మధిర, బోనకల్, చింతకాని, మండల కేంద్రాల మీదుగా యాత్ర సాగి ముదిగొండ లో ముగుస్తుందని వివరించారు. ఖమ్మం నియోజకవర్గం లో పాదయాత్ర తేదీని త్వరలో వెల్లడిస్తామన్నారు. ఆయా మండల కేంద్రాల్లో నిర్వహించే పాదయాత్రను జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాల్సిందిగా ఖదీర్, శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. ఖమ్మం జిల్లా కమిటీ చేపట్టే యాత్రకు యూనియన్ రాష్ట్ర నాయకులు సైతం తరలివచ్చి ఈ యాత్రను ముందుకు తీసుకువెళ్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడబ్ల్యూజేఎఫ్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు దువ్వా సాగర్, సహాయ కార్యదర్శి జక్కంపూడి కృష్ణ, టీబీజేఏ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆవుల శ్రీనివాస్, మానుకొండ రవి కిరణ్, స్టేట్ ఈసీ మెంబర్ టిఎస్ చక్రవర్తి, కౌన్సిల్ మెంబర్ నలుబోల మధుశ్రీ, జిల్లా కమిటీ సభ్యులు దగ్గుబాటి మాధవరావు, గరిడేపల్లి వెంకటేశ్వర్లు, కొరకొప్పుల రాంబాబు, పవన్ కుమార్, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

# కల్వకోల్ లో విషాదం

**వీధి కుక్కల దాడిలో 20 గొర్రెలు మృతి**

**కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని సర్పంచ్, గ్రామస్తుల విజ్ఞప్తి**



మహేశ్వరం, ఆగస్టు 23 (ప్రజా కలం):

రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన ఆరడి చిన్న శంకరయ్య కుటుంబ జీవనోపాధి గొర్రెల పెంపకమే. ఆదివారం గొర్రెల చావిడిలోకి వీధి కుక్కలు ప్రవేశించి దాడి చేయడంతో 20 గొర్రెలు మృతి చెందాయి.

కుటుంబం పూర్తిగా గొర్రెలపైనే ఆధారపడి జీవిస్తుండటంతో ఒక్కసారిగా ఆందోళనలో పడింది. విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని ఆమె కోరారు. కుటుంబ సభ్యులు కూడా ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు బక్కని రవి మాదిగ మాట్లాడుతూ.. పేద కుటుంబం జీవనోపాధి గొర్రెలపై ఆధారపడి ఉండగా, వీధి కుక్కల దాడిలో 20 గొర్రెలు చనిపోవడం బాధాకరమని, ప్రభుత్వం స్పందించి బాధిత కుటుంబానికి నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

# విజయవంతంగా ముగిసిన దక్షిణ భారత ఆర్థోపెడిక్ సదస్సు




హనుమకొండ, ఆగస్టు 23: ప్రజాకలం ప్రతినిధి

హనుమకొండలో మూడు రోజుల పాటు నిర్వహించిన దక్షిణ భారత ఆర్థోపెడిక్ సదస్సు ఘనంగా ముగిసింది. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు, నిపుణులు హాజరై ఆధునిక వైద్య విధానాలు, నూతన శస్త్రచికిత్సా పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానంపై తమ అనుభవాలను పంచుకున్నారు. సదస్సు సందర్భంగా దక్షిణ భారత ఆర్థోపెడిక్ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పెసరు విజయ చందర్‌రెడ్డి మాట్లాడుతూ వరంగల్‌లో ఈ స్థాయి సదస్సును విజయవంతంగా నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి ప్రముఖ ఆర్థోపెడిక్ సర్జన్లు హాజరై తమ అనుభవాలను పంచుకోవడం సదస్సుకు ప్రత్యేకతను తీసుకొచ్చిందన్నారు. వైద్య రంగంలో సాంకేతికత వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో రోబోటిక్ శస్త్రచికిత్సలు, కృత్రిమ మేధస్సు, కీళ్ల మార్పిడి, వెన్నెముక శస్త్రచికిత్స తదితర ఆధునిక విధానాలపై వైద్యులు నిరంతరం అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా యువ వైద్యులకు సీనియర్ వైద్యుల అనుభవం అందేలా ఇలాంటి సదస్సులు, వైద్య విద్యా కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు. దక్షిణ భారత ఆర్థోపెడిక్ వైద్యుల మధ్య జ్ఞాన మార్పిడి, వైద్య విద్య, శిక్షణ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. సదస్సు విజయవంతానికి సహకరించిన వైద్యులు, వక్తలు, నిర్వాహకులు, స్వచ్ఛంద సేవకులకు కృతజ్ఞతలు తెలిపారు.

స్మారక ఉపన్యాసం

సదస్సులో ప్రముఖ సీనియర్ ఆర్థోపెడిక్ వైద్యుడు డాక్టర్ వేదుల సత్యనారాయణమూర్తి స్మారక ఉపన్యాసం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ వైద్య రంగానికి, వైద్య విద్యకు ఆయన అందించిన సేవలను స్మరించుకున్నారు. వైద్య రంగంలో ఆయన చేసిన కృషి నేటి తరం వైద్యులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. సదస్సు కార్యదర్శి డాక్టర్ కె. రామ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ శాస్త్రీయ కార్యక్రమాలు వైద్యులకు ఎంతో విలువైన అనుభవాన్ని అందించాయని తెలిపారు. ప్రత్యక్ష శస్త్రచికిత్సల ప్రదర్శనలు, కృత్రిమ ఎముకలపై శిక్షణ, ప్రత్యక్ష శస్త్రచికిత్సా నైపుణ్య శిక్షణ ద్వారా ఆధునిక చికిత్సా విధానాలను ఆచరణాత్మకంగా తెలుసుకునే అవకాశం కలిగిందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి నిపుణులు ఒకే వేదికపైకి రావడం ద్వారా తమ అనుభవాలను పరస్పరం పంచుకునే అవకాశం ఏర్పడిందన్నారు. భవిష్యత్తులో ఆధునిక సాంకేతికత, పరిశోధన, వైద్య విద్యా కార్యక్రమాలు, ఆచరణాత్మక శిక్షణకు మరింత ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.

కొత్త అధ్యక్షుడిగా డాక్టర్ అల్వాల్‌రెడ్డి

సదస్సులో తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ సంఘం అధ్యక్షుడిగా హైదరాబాద్‌కు చెందిన డాక్టర్ అల్వాల్‌రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు వైద్యులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ వద్దిరాజు రాకేష్, డాక్టర్ పి. సుధీర్‌కుమార్, డాక్టర్ మహేశ్వర్, డాక్టర్ శ్రవణ్, డాక్టర్ బంగారుస్వామి, డాక్టర్ శిరీష్ తదితర ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com